




బుధవారం 10 సెప్టెంబర్ 2025 పేజీలు : 16

# రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు

దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి

సంగారెడ్డి వైద్య కళాశాల నుండి వర్చువల్ గా క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ప్రారంభించిన మంత్రి.

త్వరలో అందుబాటులోకి రానున్న మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ వాహనాలు .

ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ నూరి దత్తాత్రేయ నాయుడు అడ్వైజర్ గా క్యాన్సర్ ఎలిమినేషన్ కార్యక్రమం.

నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషల శిక్షణ కోసం ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ తో ఒప్పందం.

# లింగంపల్లి గురుకుల పాఠశాల పాత డార్మెటరీ బ్లాకుకూలిన ఘటనలో విద్యార్థులు సురక్షితం



జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

ప్రమాదం జరిగిన వెంటనే హుటాహుటిన లింగంపల్లి పాఠశాలకు చేరిన కలెక్టర్ .

పాఠశాలలో చేపట్టిన ఎస్ డి ఆర్ హెచ్ బృందం సహాయక చర్యలను పర్యవేక్షణ

రూ.7 కోట్లతో నూతన భవనం నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు

ప్రమాదకరమైన భవనాల వైపు విద్యార్థులు వెళ్లకుండా కౌన్సిలింగ్

అందుబాటులో ఉన్న సురక్షితమైన గదుల్లో తరగతులు, హాస్టల్

# పట్టపగలే అడ్డగోలు అక్రమ మట్టి దందా...

## రెవెన్యూ అధికారులకు క్రమశిక్షణ ఉందా లేదా?

## ఓ విలేఖరి ఫోన్ చేసిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు

పట్టపగలే అక్రమంగా మట్టిదంద నిర్వహిస్తున్న నిర్వాహకులకు రెవెన్యూ అధికారులు వత్తాసు పలుకుతున్నారు. మనోహరాబాద్ మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన క్రమశిక్షణ లేకుండా పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. మంగళవారం, ఓ విలేకర్ ఫోన్ చేసి తాసిల్దార్ కు అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని ఫిర్యాదు చేయగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ పంపిస్తానని చెప్పి కల్లిబల్లి మాటలు చెప్పి తప్పు దోవ పట్టించారు విలేకరిని. పట్టపగలే కూచారం నుంచి రాంగ్ రూట్లో క్లాసిక్ దాబా వద్ద వరకు అక్రమ మట్టి లారీలు నడుస్తున్న పట్టించుకోని అధికారులకు ముడుపులు ఎన్ని ముట్టాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పట్టపగలే జాతీయ రహదారిపై అక్రమ మట్టి దందా నడుస్తుంటే రెవెన్యూ అధికారులు జీతాల కంటే బత్యాలకు ఎక్కువగా ఆశపడి తన వంతు ఉద్యోగం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కూచారం నుంచి కళ్ళకల్ పుట్టగొడుగుల కంపెనీ వరకు పట్టపగలే అడ్డగోలు అక్రమ మట్టి దందా నిర్వహిస్తుంటే భూభారతి మేము బిజీగా ఉన్నామని రెవెన్యూ అధికారులు తప్పించుకుంటున్నారు. ఇలా రోజురోజుకు పట్టపగలే అధికారులతో కుమ్మక్కై ఇష్టం వచ్చినట్లుగా అక్రమ మట్టి దందా నిర్వహిస్తున్నారు. తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ ని పంపిస్తానంటూ మాటలతో నమ్మబలికించి మంగళవారం సాయంత్రం వరకు ఏ ఒక్క టిప్పర్ ను కూడా సీట్ చేయలేని పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆరోపిస్తున్నారు.



# ధర్మ సంరక్షణకు మహా యజ్ఞం



భక్తిశ్రద్ధలతో లక్ష జపం.. వైభవంగా శివపార్వతుల కళ్యాణం

వేదమంత్రాలతో ఆలయ పరిసరాలు

# ఉపకార వేతనాలు విద్యార్థుల హక్కు

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):–** బడుగు , బలహీన వర్గాల విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాలు దానం కాదని అది విద్యార్థుల హక్కు అని రాష్ట్ర వనవాసి కో కన్వీనర్ గూగులోత్ పరశు రాం అన్నారు ఈరోజు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ లో విద్యార్థుల పట్ల ప్రభుత్వ తీరుకు నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో చేపట్టిన భిక్షాటన కార్యక్రమం లో పరుశురాం మాట్లాడుతూ గత కొన్నేళ్లు గా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకం కింద ప్రభుత్వం విడుదల చేసే బకాయిలు సమయానికి విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిపోయిందన్నారు. ప్రస్తుతం తెలంగాణాలో పెండింగ్‌లో ఉన్న బకాయిలు మొత్తం తొమ్మిది వేల కోట్లకు పైగా చేరుకుందన్నారు. ప్రతీ సంవత్సరం వేలాది మంది విద్యార్థులు ఇంజినీరింగ్, మెడిసిన్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ వంటి కోర్సుల్లో చేరుతున్నారన్నారు వారి ఆశలు మాత్రం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌పైనే ఆధారపడి ఉంటాయన్నారు. కానీ ఈ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిపోయాయిందన్నారు. కొన్ని కళాశాలలు చదువు పూర్తయినా స్కాలర్‌షిప్ పడలేదని సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఆపేస్తున్నాయన్నారు. దీంతో కొందరు విద్యార్థులు అప్పు తీసుకొని చదువు కొనసాగిస్తున్నారన్నారు. దీంతో చాలా మంది విద్యార్థులు మధ్యలోనే చదువును మానేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 నుండి ఇప్పటివరకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు



రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు సక్రమంగా జరగలేదన్నారు. ఒకవైపు 'విద్యావంతమైన తెలంగాణ' అని చెబుతూనే, మరోవైపు విద్యార్థుల భవిష్యత్తు చీకటిలో మిగిలిపోవడం విరుద్ధంగా ఉందన్నారు. ఇందుకు తక్షిణ పరిష్కారాలు అవసరమన్నారు. అందుకే ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తొమ్మిది వేల కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా ఎడ్యుకేషన్ గ్యారెంటీ ఫండ్ ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలన్నారు.ఈ కార్యక్రమం లో నగర జోనల్ ఇంచార్జ్ భాను ప్రసాద్,కళాశాల అధ్యక్ష కార్యదర్శి అరవింద్, కావ్య, నగర కార్యవర్గ సభ్యులు నరేష్,తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయకుమార్**

**తిమ్మాపూర్ గ్రామ సమస్యలను మంత్రి వివేక్ వెంకటస్వామి గారి దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలో పరిష్కారం చేస్తాం**

**తిమ్మాపూర్ గ్రామ ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుంది..........విజయ్ కుమార్**




జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసానిపల్లి రాజు ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్స్ ఆఫ్ హోప్ సంస్థ సహకారంతో ఉచిత మెగా వైద్య కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా కొమ్ము విజయకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం విజృంభిస్తున్న విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఎమ్మార్పీ ఎస్ సామాజిక అంశాల పైన నిరంతరం పోరాటం చేసే సంఘం అని ఎమ్మార్పీఎస్ ను అభినందించారు ఆశ్రయం హ్యాండ్స్ ఆఫ్ హోప్ సంస్థ 20 సంవత్సరాలుగా పేదలకు వైద్యం అందించే విషయంలో అగ్రగామిగా ఈసీజీ, కంటి పరీక్షలు చేసి ఉచితంగా కండ్ల అద్దాలు మరియు మందు ఇవ్వడం పేదలకు ఎంతో మేలు చేశాయి అన్నారు. ఆశ్రయం హ్యాండ్ అఫ్ హోప్ కో ఆర్డినేటర్ జయరాజు మాట్లాడుతూ ఈరోజు తిమ్మాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం లో జనరల్ పేషెంట్స్ – 386 కంటి పేషెంట్స్ – 216కంటి అద్దలు – 65 డెంటల్ – 42 పరీక్షలు చేసి ఉచితంగా మందులు కళ్లద్దాలు ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మా సంస్థ నుండి . జయరాజు– కో ఆర్డినేటర్ డా.. జితేంద్ర రెడ్డి జనరల్ ఫిజిషియన్ భరత్ – జనరల్ ఫిజిషియన్ డా.. రాగ చందన – జనరల్ ఫిజిషియన్ డా. లిఖిత – డెంటల్ డాక్టర్ . నవీన్ – కంటి ప్రరీక్ష . కుసుమ ల్యాబ్ స్వామి – ఫార్మసీ శామ్యూల్,సామ్ కంచి రవి,శివ తిమ్మాపూర్ గ్రామం సర్పంచ్ శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ అనంతసాగర్ గ్రామ అధ్యక్షుడు దండు రవీందర్ తిమ్మాపూర్ గ్రామస్తులు కొంతం లక్ష్మయ్య అక్కరాజు రాజయ్య, మెండె కనకయ్య, టి. సత్యనారాయణ పోచంపల్లి రమేష్ గుంద్రు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి ని కలిసిన జిల్లా అధ్యక్షుడు



**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):–** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మంగళవారం నాడు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తడ్క జగదీశ్వర్ కుటుంబ సమేతంగా కలిసారు. తాడేపల్లి గూడెంలోని జగన్మోహన్ రెడ్డి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి ఎన్ని ఇబ్బందులొచ్చినా మీ వెంట ఉంటామని చెప్పినట్లు జగదీశ్వర్ తెలిపారు.

## ప్రాథమిక విద్య పటిష్టమైతేనే విద్యార్థుల భవిష్యత్తు

**–జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్**



సిద్ధిపేట , సెప్టెంబర్ 9, (ప్రజాజ్యోతి ): ప్రాథమిక విద్య పటిష్టమైతే విద్యార్థుల భవిష్యత్తు బలపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా స్థాయి టి.ఎల్.ఎం మేళా నిర్వహించారు. జిల్లా విద్యాధికారి శ్రీనివాస రెడ్డి గారు మేళాను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ మాట్లాడుతూ టి.ఎల్.ఎంలను కేవలం మేళాల కోసమే కాకుండా బోధనలో మరింతగా ఉపయోగించాలన్నారు. సిద్దిపేట జిల్లా విద్యాశాఖ రాష్ట్రంలో అన్ని అంశాల్లో ముందంజలో ఉందని జిల్లా విద్యాధికారి శ్రీనివాస రెడ్డి అన్నారు. ప్రతి విషయంనుండి రెండు ప్రదర్శనలు రాష్ట్ర స్థాయి టి.ఎల్.ఎం మేళాకు ఎంపికయ్యాయి.ఈ కార్యక్రమములో అకడమిక్ మానిటరింగ్ అధికారి ముంద్రాతి రమేశ్ , ప్లానింగ్ కోఆర్డినేటర్ రామస్వామి లు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి మతి భ్రమించి మాట్లాడుతున్నాడు : మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**పెద్దపల్లి :** సీఎం రేవంత్ రెడ్డికి మతి భ్రమించి మాట్లాడుతున్నాడు. ఆయనతోపాటు మొత్తం మంత్రివర్గాన్ని రీ కాల్ చేయా అని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. మంగళవారం మంథని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆయన ఎంత ఎత్తు ఉన్నడో అంతే మెదడు ఉందని సీఎంను ఘాటుగా విమర్శించారు. మీ ఎత్తుకన్న తక్కువ మెదడు ఉన్నట్టు మాట్లాడుతున్నావని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి పిచ్చిపట్టినట్టు మాట్లాడితే ఊరుకోమన్నారు. రేవంత్ రెడ్డిని ఎర్రగడ్డ హాస్పిటల్‌కు తరలించాలని రాష్ట్రపతిని కోరుతున్నామన్నారు. హైట్‌కి తగ్గట్టు మెదడు పెంచుకోవాలని రేవంత్‌కు సూచించారు. నీకు తెలివి లేదు, నీ పక్కన ఉన్న మంత్రులకు తెలివి లేదన్నారు. ఎల్లంపల్లి ప్రారంభించింది 2004లో.. పూర్తయింది 2016లో అలాంటప్పుడు ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ను శ్రీపాద ఎలా కట్టాడు? శ్రీపాద రావు చనిపోయింది 1999లో అని గుర్తు చేశారు. పొడుగున్నోనికి తెలివిలేదంటూ హరీశ్ రావును అవహేళన చేసేలా మాట్లాడావు. పొట్టిగున్న నీకేముంది? కాళేశ్వరం కూలిపోలేదు, నీ ముఖం కూలిపోయిందన్నారు. కాంగ్రెస్ మంత్రి వర్గం తెల్లకల్లు తాగిన కోతిలాగ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా తెలివిగా వ్యవహరించండి. అన్నారం, సుందిల్ల బ్యారేజీలను వాడండి. లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా సముద్రం పాలవుతున్నాయి.

## కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ తెలంగాణకు పూర్వవైభవం

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ తెలంగాణ పూర్వవైభవం రావాలన్న ఆశతో ఉన్నారని గుర్తు చేశారు. అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క హామీ నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. ఇవన్నీ కూడా ప్రజలకు వివరించాలని తెలిపారు. సమావేశంలో కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కో–ఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్‌గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, తూము శ్రవణ్ కుమార్, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు సంజీవ్, ప్రధాన కార్యదర్శి షరీఫ్ కురేషి, కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు అజీముద్దీన్, సయ్యద్ రసూల్, కళ్యాణి పాల్గొన్నారు.

# తెలుగింటి వెలుగు రేఖ కాళోజి

జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు
పి.రాములు నేత

**జహీరాబాద్, సెప్టెంబర్ 09( ప్రజా జ్యోతి న్యూస్ )**జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థా పకులు నినాదం ఎవరిదైనా కావచ్చు దాని వెనకాల మన ప్రయోజనం ఉన్నదో లేదో చూసి నినాదించాలి అని సమాజానికి తెలిపిన ఆధునిక కవి కళోజి నారాయణ రావు. జహీరాబాద్ పురపాలక సంఘంలో ఏర్పాటు చేసిన ఆధునిక కవి స్వాతంత్ర సమరయోధులు కాళోజి నారాయణరావు జన్మదినం వేడుకలలో పాల్గొన్న జాగో తెలంగాణ వ్యవస్థాపకులు పి.రాములు నేత జన్మదినాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కళ్ళోజి నారాయణరావు ఒక గొప్ప ఆధునిక కవి స్వాతంత్ర సమరయోధులు అని అన్నారు. వాస్తవానికి వారి కవిత్వాలు ఎందరో ప్రజలను చైతన్యం చేసే విధంగా ఎందరికో జ్ఞానోదయం అయ్యే విధంగా ఉండేవి అన్నారు. వారి కవిత్వాలు నినాదం ఎవరిదైనా కావచ్చు దాని వెనకాల మన ప్రయోజనం చూసుకొని నినాదించండి అదేవిధంగా ఒక సిరా చుక్క



లక్ష మెదడులను కదిలిస్తుంది ప్రాంతీయ తరుడు మోసం చేస్తే పొలిమేరల దాకా తరిమి వేద్దాం ప్రాంతీయుడు మోసం చేస్తే ప్రాంతం లోనే పాతివేద్దామని తన చిన్న చిన్న కవిత్వాలు ద్వారా సమాజాన్ని ఎంతో చైతన్యం చేసిన ఘనత కళ్ళోజి కి సొంతం అని కలోజి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మునిసిపల్ కమిషనర్ సుభాష్ రావు దేశ్ముఖ్ సుధీర్ బండారి శ్రీకాంత్ రెడ్డి బండి మోహన్ రాకేష్ పురపాలక సంఘం సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజున మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోటంగారి యాదమ్మ శంకరయ్య గారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని వక్తల ఉపన్యాసాలు విద్యార్థుల ఆట పాటల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మాట్లాడుతూ.. అన్ని వృత్తుల కెల్లా ఉపాధ్యాయవృత్తి ఉన్నతమైనదని వారు కొనియాడారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు సన్మానించడం అనేది మన భారతీయ సాంప్రదాయమని అన్నారు. గత సంవత్సరం పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 100% ఉత్తీర్ణత రావడం వెనుక ఉపాధ్యాయుల కృషి కూడా ఉందని అన్నారు. గడచిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధిక మార్కులతో పాఠశాలను జిల్లా స్థాయిలో వచ్చే విధంగా మరోసారి కృషి చేయాలని అందుకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పూర్తిగా సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ సుజాత మాట్లాడుతూ.. బొడ్మట్ పల్లి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ , గ్రామ ప్రజలకు గురువుల పట్ల అభిమానం గౌరవం ఉండడం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తులో గ్రామ ప్రజల సహకారం పాఠశాలపై ఉండాలని వారు కోరారు. ఉపాధ్యాయులంతా సమిష్టి కృషితో



మరోసారి 100% రిజల్ట్ తేవడమే కాకుండా జిల్లాస్థాయిలో తేవాలని వారు కోరారు. ఉపాధ్యాయుల కృషికి ప్రతిఫలం దక్కిందని భావించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు శాలువా ,మెమొంటోతో గ్రామ పెద్దలు సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అల్లాదుర్గం మండల ఎంఈఓ ధనుంజయ గౌడ్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు స్వప్న ఉపాధ్యాయులు కృష్ణ, లత , అశోక్, నాగరాణి, దశరథ్, మౌలానా పిఆర్టియు మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు తలారి రాందాస్, గ్రామ పెద్దలు పట్లోళ్ల నర్సప్ప,ముద్దాపురం వీరప్ప, ఘటంగారి ఈశ్వరప్ప, కళాలి నాగరాజుగౌడ్, కోలపల్లి శ్రీనివాస్, కలాలి సంతోష్ గౌడ్, కంకర కళాలి భూపాల్ గౌడ్, ముద్దాపురం నాగప్ప, దానం పల్లి పోచయ్య, కోలపల్లి అనిల్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి గురుకుల హాస్టల్ భవనం కూలి ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలు

ముందస్తు జాగ్రత్త పాటించకపోవడం
వలనే ఈ దుర్ఘటనలిసమతా సైనిక్ దళ్

జహీరాబాద్, సెప్టెంబర్ 09( ప్రజా జ్యోతి న్యూస్ )మునిపల్లి మండలం లింగంపల్లి గ్రామంలో గల గురుకుల పాఠశాలలో హాస్టల్ భవనం కూలి ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంపై సమతా సైనిక్ దళ్ నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా నాయకులు అధికారులకు సూచించినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు పాటించ కుండా నిర్లక్ష్యం వహించడం వల్లనే ఈ దుర్ఘటన జరిగిందని సమతా సైనిక్ దళ్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు సంగారెడ్డి జిల్లా



అధ్యక్షులు కర్ణం రవికుమార్ అన్నారు. భవనం కూలి గాయాల పాలైన ముగ్గురు విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రిలో కాకుండా వారికి కార్పొరేట్ హాస్పిటల్లో నాణ్యమైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు శిథిలావస్థకు చెందిన భవనాలను గుర్తించి విద్యార్థులను అక్కడి నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా రాజకీయ నాయకులు అధికారులు చర్యలు తీసుకోవాలని సమతా సైనిక్ దళ్ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది.

## పట్టపగలే అడ్డగోలు అక్రమ మట్టి దందా...

- రెవెన్యూ అధికారులకు క్రమశిక్షణ ఉందా లేదా?
- ఓ విలేఖరి ఫోన్ చేసిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు



**మనోహరాబాద్, సెప్టెంబర్ 09 ( ప్రజా జ్యోతి)** పట్టపగలే అక్రమంగా మట్టిదంద నిర్వహిస్తున్న నిర్వాహకులకు రెవెన్యూ అధికారులు వత్తాసు పలుకుతున్నారు. మనోహరాబాద్ మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన క్రమశిక్షణ లేకుండా పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. మంగళవారం, ఓ విలేకర్ ఫోన్ చేసి తాసిల్దార్ కు అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని ఫిర్యాదు చేయగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ పంపిస్తానని చెప్పి కల్లిబల్లి మాటలు చెప్పి తప్పు దోవ పట్టించారు విలేకరిని. పట్టపగలే కూచారం నుంచి రాంగ్ రూట్లో క్లాసిక్ దాబా వద్ద వరకు అక్రమ మట్టి లారీలు నడుస్తున్న పట్టించుకోని అధికారులకు ముడుపులు ఎన్ని ముట్టాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పట్టపగలే జాతీయ రహదారిపై అక్రమ మట్టి దందా నడుస్తుంటే రెవెన్యూ అధికారులు జీతాల కంటే బత్యాలకు ఎక్కువగా ఆశపడి తన వంతు ఉద్యోగం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కూచారం నుంచి కళ్ళకల్ పుట్టగొడుగుల కంపెనీ వరకు పట్టపగలే అడ్డగోలు అక్రమ మట్టి దందా నిర్వహిస్తుంటే భూభారతి మేము బిజీగా ఉన్నామని రెవెన్యూ అధికారులు తప్పించుకుంటున్నారు. ఇలా రోజురోజుకు పట్టపగలే అధికారులతో కుమ్మక్కై ఇష్టం వచ్చినట్లుగా అక్రమ మట్టి దందా నిర్వహిస్తున్నారు. తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ ని పంపిస్తానంటూ మాటలతో నమ్మబలికించి మంగళవారం సాయంత్రం వరకు ఏ ఒక్క టిప్పర్ ను కూడా సీట్ చేయలేని పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆరోపిస్తున్నారు. కొంతమంది దళారులను మట్టి మాఫియా తో పాటు ఏర్పరచుకొని పట్టపగలే ఈ మట్టిదందకు తెర తీసినట్లు విశ్వసనీయ సమాచారం. తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం ఇదేమి చోద్యమని పలువురు విమర్శలు వినిపిస్తున్నాయి.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 9**కౌడిపల్లి మండలం ముత్రాజ్ పల్లి గ్రామంలో సోమవారం గ్యాస్ సిలిండర్ పేలడంతో ఆకుల శ్రీనివాస్ ఇల్లు ధ్వంసం కాగా . ఈ ఘటనలో బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు ఘటనపై ఆరాధించారు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ప్రమాద సమయంలో ఎవరికీ ప్రాణనష్టం జరగకపోవడం సంతోషకరమన్నారు , బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ. అధ్యక్షులు శ్రీనివాసరావు , నాయకులు చర్ల. శ్రీనివాస్ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్ , కోర్ర శీను నాయక్, మాజీ ఉపసర్పంచ్ సాలె వెంకటేశం ,కిరణ్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు

# ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో.

**కూలడానికి సిద్ధంగా ఉన్న రెండు జిల్లాల సరిహద్దు**

**మహారాజు వాగుపై నిర్మించిన వంతెన.**



**కల్హే ర్. 9. సెప్టెంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలో మండల కేంద్రమైన కల్హే ర్ లోని మహారాజు వాగు పై నిర్మించిన వంతెన ఎప్పుడు కూలుతుందో ఎప్పుడు ఏమి జరుగుతుందో అయోమయ స్థితిలో ఉన్నది ఈ వంతెన ద్వారా కామారెడ్డి జిల్లా మరియు సంగారెడ్డి జిల్లా దాదాపు పది మండలాలకు అనుసంధానమై ఉన్న ఈ వంతెన కూలడానికి సిద్ధంగా ఉంది. గత రెండు శతాబ్దాల క్రితం నిర్మించిన ఈ బ్రిడ్జ్ గతంలో గూర్చిన వర్షాలకు బీటలు వారి పై పెచ్చులు పూర్తిగా ఊడిపోతున్నాయి అధిక బరువైన వాహనంలో వెళ్లినప్పుడు వంతెనలో ప్రకంపనాలు వచ్చి వణుకుతున్నట్లు కనిపిస్తుంది. రెండు జిల్లాల సరిహద్దులను కలిపే రహదారి ప్రమాదాలకు నిలయమై ఉంది నారాయణఖేడ్ మరియు జూకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు మరియు మెంబర్ అఫ్ పార్లమెంట్ సురేష్ కుమార్ శెట్కార్. లకు రెండు నియోజకవర్గాలకు చెందిన ప్రజలు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసి సందర్భాలు చాలా ఉన్నాయి కానీ ఫలితాలు సున్నా అన్నట్టు ప్రజల గుసగుసలాడుతున్నారు. పలు వ్యాపార సంస్థలు ఆరోగ్య సమస్యలకు దగ్గరలోని నిజామాబాద్ కామారెడ్డి బాన్స్వాడ పట్టణంలో నాకు వెళ్లాలంటే ఈ వంతెని ఒకటే మార్గం . గత సంవత్సరం రహదారి మరమ్మత్తు కొరకు దాదాపు 3 కోట్ల రూపాయలు మంజూరైనట్లు పత్రికలలో నాయకులు పలు రకాలుగా ప్రకటనలు గుప్పిచ్చిన నరకయాతనకు నరకాన్ని చూపించే మొదటి మెట్టు కల్హే ర్ రహదారి ఉన్నదని ప్రజలు ప్రభుత్వ అధికారులకు ప్రజా నాయకులకు వంతెన నిర్మాణం మరియు రహదారి పనులను వెంటనే ప్రారంభించి సమస్యల జాతిమీలమవుతున్న వాటిని దూరం చేయాలని ప్రజలు వారికి సవినయంగా విజ్ఞప్తితో కోరుతున్నారు

# కాళోజిని ఆదర్శంగా తీసుకోవాలి.

**మండల విద్యాధికారి మధుమోహన్ .**



**ప్రతిపక్షం మెదక్ టౌన్ సెప్టెంబర్ 09:** ప్రజాకవి కాళోజిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని హవేళి ఘణపూర్ మండల విద్యాధికారి మధుమోహన్ అన్నారు.హవెలిఘనపూర్ కూచన్ పల్లి పాఠశాలలో తెలుగు భాషా పండిత ఉపాధ్యాయులతో కలసి మండల విద్యాధికారి మదన్మోహన్ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రజల గొంతుకగా జీవితాంతం బతికిన కాళోజీ ఎప్పటికీ చిరస్మరణీయుడే అని అన్నారు.మన తెలంగాణ భాషను,యాసలోని మాధుర్యాన్ని తన రచనలతో ఎలుగెత్తి చాటారని కొనియాడారు.భాష రెండు విధాలుగా ఉంటుందని,ఒకటి బడి పలుకుల భాష,రెండోది పలుకుబడుల భాష, పలుకుబడుల భాష కావాలని చెప్పిన తెలంగాణ వైతాళికుడు కాళోజీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేందర్, సత్యనారాయణ, ఎల్లయ్య, ఉంగ్రాళ్ళ రాజేశం, నరేష్ చారి, నల్ల అశోక్, శశికుమార్, రాజు, యాదగిరి, శ్రీనివాస్, రామానుజ, ఉపాధ్యాయురాలు, పద్మావతి, శ్రీలత, గిరిజ, సరిత, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**-యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో గురువులకు సత్కారం**

**ఉత్తమ విద్యార్థులకు బహుమతులు**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి సెప్టెంబర్ 5:** మాదారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సత్కారంతో పాటు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి ఉత్తమ విద్యార్థి ని అభినందించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జలగరి ఎట్టయ్య ముదిరాజ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్య అనేది జీవితాన్ని వెలుగొందించే దీపమని, లక్ష్యాన్ని ఎంచుకుని నిరంతర కృషితో ముందుకు సాగితేనే ఉన్నత స్థానంలో నిలవగలమని ఆయన సూచించారు. ఉపాధ్యాయుల త్యాగం, కృషి వల్లే సమాజంలో మంచి పౌరులు అవతరిస్తారని కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులందరిని ఘనంగా సత్కరించడంతో పాటు, ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతులు, అభినందన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా యువజన వికాస్ సమితి అధ్యక్షుడు బి. విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, కృషి, నిబద్ధతతో ముందుకు సాగి ఉన్నతమైన స్థానాన్ని అందుకోవాలని సూచించారు. సమాజానికి సేవ చేసే లక్ష్యంతో సమితి ఎల్లప్పుడూ విద్యా అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు కవిత మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరపడం ఆనందంగా ఉందని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్న యువజన వికాస్ సమితి సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఉపాధ్యాయులు పద్మజ, సత్యనారాయణ, కృష్ణగౌడ్, భానుమతి, షణ్ము, సంతోష్, స్వామి, అనిల్‌కుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నా

## చోరీకి యత్నించిన మహిళకు దేహశుద్ధి

**ఆర్టీసీ ప్రాంగణంలో ఘటన**



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) చోరీకి యత్నించిన మహిళకు దేహశుద్ధి చేసిన ఘటన మంగళవారం నర్సాపూర్ ప్రయాణ ప్రాంగణంలో చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని చిన్న చింతకుంట గ్రామానికి చెందిన కాల్వ గడ్డ యాదమ్మ గండి మైసమ్మలోని వారి బంధువుల ఇంటికి వెళ్లేందుకు నర్సాపూర్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో బస్సు రాక కోసం ఎదురుచూస్తుంది. ఈ క్రమంలో గాజులరామారం, మార్కండేయ నగర్'కు చెందిన అల్లి శివలక్ష్మి యాదమ్మ వెంట తీసుకువచ్చిన దుస్తుల బ్యాగును చోరీ చేసేందుకు ప్రయత్నించింది. గమనించిన స్థానికులు సదరు మహిళను పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకి అప్పగించారు.

## మండల గౌడ సంఘం అధ్యక్షునిగా నాయిని వెంకట్ గౌడ్ (గజిని )



**కొల్చారం( ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 9 :** సంఘ సమస్యలపై పరిష్కరించేందుకు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని ) స్పష్టం చేశారు. మంగళవారం నాడు మండల పరిధిలోని చిన్నగన్పూర్ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసినగౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద ఎత్తున సభ్యులు హాజరై నూతన మండల కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా అగ్రికల్చర్ రాష్ట్ర ఫోరం అధ్యక్షులు అక్కంగారి శ్రీహరి గౌడ్ వ్యవహరించగా మండల గౌడ సంఘం అధ్యక్షునిగా నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గా భూతిపురం శేఖర్ గౌడ్ (వరిగుంతం) సాయిబాబా గౌడ్ (యేనగండ్ల) గోకని యాద గౌడ్ (రంగంపేట) బొమ్మ చంద్రం గౌడ్ (అంసానిపల్లి) ప్రధాన కార్యదర్శి రాంసాని పల్లి అంజ గౌడ్ (చిన్న ఘనపూర్) కార్యదర్శులు దయాకర్ గౌడ్ (రాంపూర్) కోశాధికారి పి. రామకృష్ణ గౌడ్( కొల్చారం) కార్యవర్గ సభ్యులు ఎండబెట్ల మురళి గౌడ్ (పైతర),మల్లాగౌడ్ (మాందాపూర్), గిరి గల్ల వెంకట్ గౌడ్ (చిన్నగనాపూర్) రాజు గౌడ్ (నాయిని జలాల్పూర్) శ్యామ్ గౌడ్, కోనాపూర్, గౌరవ ముఖ్య సలహాదారులు కొమ్ముల యాదగౌడ్ (పోతంశెట్టిపల్లి), అశోక్ గౌడ్ (కొల్చారం),మల్లేష్ గౌడ్ (కిష్టాపూర్), శివకుమార్ గౌడ్ (కొల్చారం) శంకర్ గౌడ్ సంగాయిపేట్, శ్రీనివాస్ గౌడ్ (పోతిరెడ్డిపల్లి) లు ఎన్నికయ్యారు. సమావేశంలో మాజీ సర్పంచులు శ్రీధర్ గౌడ్, రాజా గౌడ్ ,సత్యనారాయణ గౌడ్, యాద గౌడ్, మాజీ ఎంపీటీసీలు,శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ లు, వైస్ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ఘనంగా కాళోజీ జయంతి

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి సెప్టెంబర్ 9:** తెలంగాణ కవి, రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు కాళోజీ నారాయణరావు 111వ జయంతి ఉత్సవాలు మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ స్టూడెంట్ లైఫ్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా కవిగా ప్రసిద్ధి చెందిన కాళోజీ నారాయణరావు (9 సెప్టెంబర్ 1914 13 నవంబర్ 2002) తన రచనల ద్వారా సామాజిక స్పృహను పెంపొందించడంతో పాటు మానవ విలువలను ప్రతిబింబించారు. ప్రజల మాటను ప్రజల భాషలోనే అద్భుతంగా వ్యక్తీకరించిన అరుదైన రచయితగా ఆయన ఖ్యాతి పొందారు. ఆయన అపార కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 1992లో పద్మవిభూషణ్ అవార్డు అందజేసింది. అంతేకాక తెలంగాణ ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును భాషా దినోత్సవంగా ప్రకటించింది. ఈ సందర్భంగా గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు కాళోజీ చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు అర్పించి, ఆయన సాహిత్య సేవలను స్మరించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజల గొంతుకగా, తెలంగాణ సాంస్కృతిక ప్రతీకగా కాళోజీ నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఆయన రచనలు తరతరాలకు స్ఫూర్తినిస్తూ, తెలంగాణ సాహిత్య వారసత్వాన్ని మరింత



వెలుగొందిస్తున్నాయని అన్నారు. తదనంతరం గీతం హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్తో పాటు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు కాళోజీకి నివాళులు అర్పించారు. తెలంగాణ సాహిత్య సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, ప్రోత్సాహం పట్ల గీతం విశ్వవిద్యాలయం కట్టుబాటును ఈ కార్యక్రమం ప్రతిబింబించిందని నిర్వాహకులు తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 9** కౌడిపల్లి మండలం ముత్రాజ్ పల్లి గ్రామంలో సోమవారం గ్యాస్ సిలిండర్ పేలడంతో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ ఇల్లు స ధ్వంసం కావడం జరిగింది. ఈ ఘటన తెలిసి మంగళవారం ఎమ్మెల్యే సునీత రెడ్డి శ్రీనివాస్ కుటుంబానికి పరామర్శించారు. ఘటన జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకుని అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. గ్యాస్ ఏజెన్సీ తో మాట్లాడి వారికి సంబంధించిన ఇన్సూరెన్స్ నష్టపరిహారం తొందరగా వచ్చే విధంగా చూడాలని వారికి సూచన చేయడం జరిగింది. స్థానిక ఎమ్మార్వో , ఎంపీడీవో ఆర్ఐ లను తొందరగా సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది.ప్రమాద సమయంలో ఎవరికీ ప్రాణనష్టం జరగకపోవడం సంతోషకరం అని పేర్కొంటూ, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ శ్రీహరి నాయకులు మాజీ జిల్లా కోఆప్షన్ మెంబెర్ మన్సూర్, దుర్గా రెడ్డి, రాజి



రెడ్డి మాజీ సర్పంచ్ ఎల్ల ,జడ్పీటీసీ కవిత అమర్ సింగ్ మాజీ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, ఎంపీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ , కౌడిపల్లి గ్రామ యూత్ అధ్యక్షుడు మంగళపర్తి సందీప్ కుమార్ ,మాజీ సర్పంచ్ సంజీవ్, మాజీ ఉప సర్పంచ్ ఊరట్ల శివ, చంద్రశేఖర్ గుప్తా, సత్య గౌడ్, కల్లూరి సంజీవ, లక్ష్మయ్య రామాంజనేయులు, , భిక్షపతి, లింగం తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అధాలత్ ద్వారా కేసుల పరిష్కారం

: సీఐ వెంకట్ రెడ్డి

రాజి మార్గమే....రాజా మార్గం: సీఐ వెంకట్ రెడ్డి



**సిర్గాపూర్/కంగ్టి సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్/ కంగ్టి/ కల్హేర్ సీఐ వెంకట్ రెడ్డి మంగళవారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ...ఈ నెల 13 వ ఫస్ట్ క్లాస్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ నారాయణ్ ఖేడ్ కోర్టులో లోక్ అదాలత్ ఉంది. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకునేందుకు ఇంకా నాలుగు రోజులు మాత్రమే అవకాశం ఉన్నది. రాజీ చేసుకునే ఇరు వర్గాలు ఈ నాలుగు రోజులలో మీ పోలీసు స్టేషన్కి గానీ, కోర్టుకు గానీ హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి, ఆ కేసును పూర్తిగా క్లోజ్‌చేయించబడును. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, భూతగాదాలుకు సంబంధించిన కేసులు, భార్య భర్తల కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, అక్రమ రవాణా (ఇసుక, మట్టి, కట్టెలు, మద్యం మరియు ఇతరములు), పేకాట కేసులు వంటివి రాజీ కుదుర్చుకునే సువర్ణ అవకాశం "రాజీ మార్గమే రాజా మార్గమని" ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు. దీనికోసం ఫిర్యాదు దారుడు, నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని మీ సమీపంలో ఉన్నా పోలీస్ స్టేషన్, కోర్టుకు గానీ రావాల్సిందిగా సీఐ వెంకట్ రెడ్డి అన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి..

ఎస్సైరంజిత్ రెడ్డి.




**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్. 9 లోక్ అదాలత్** సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ రంజిత్ రెడ్డి సూచించారు మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరిగే జాతీయ మెగా జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆ ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపారు . రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు , ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పద్ద దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

## మునిపల్లి మండలం లింగంపల్లి లోని గురుకుల పాఠశాలను పరిశీలించిన మంత్రి

-గురుకుల విద్యార్థుల క్లాస్ లు యధావిధిగా కొనసాగేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



**సంగారెడ్డి , సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా మునిపల్లి మండలం లింగంపల్లి లోని గురుకుల పాఠశాల లో ప్రమాదవశాత్తు హాస్టల్ గోడ కూలి ముగ్గురు విద్యార్థులు స్వల్పంగా గాయపడిన ఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. జరిగిన ఘటన పై అధికారులతో మంత్రి చర్చించారు. హాస్టల్ లోని మిగిలిన భవనాల స్టాండర్డ్స్ ను పరిశీలించి ఉపయోగానికి పనికిరాని వాటిని బ్లాక్ చేసి నివేదిక సమర్పించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా శాఖ అధికారులను ఆదేశించారు . హాస్టల్ గోడ కూలి స్వల్పం గా గాయపడిన ముగ్గురు (3) విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ని హాస్టల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గురుకుల విద్యార్థుల క్లాస్ లు యధావిధిగా కొనసాగేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశించారు .

# రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు



దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి

సంగారెడ్డి వైద్య కళాశాల నుండి వర్చువల్ గా క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ప్రారంభించిన మంత్రి.

త్వరలో అందుబాటులోకి రానున్న మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ వాహనాలు .

ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ నూరి దత్తాత్రేయ నాయుడు అడ్వైజర్ గా క్యాన్సర్ ఎలిమినేషన్ కార్యక్రమం.

నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషల శిక్షణ కోసం ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ తో ఒప్పందం.

**సంగారెడ్డి , సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో మరో ముందడుగు వేసింది. క్యాన్సర్ వ్యాధి చికిత్సను ప్రజలకు చేరువ చేయడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో క్యాన్సర్ డే కేర్ సెంటర్ ల ప్రారంభం ద్వారా క్యాన్సర్ వ్యాధిపై పోరాటానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం సంగారెడ్డి వైద్య ఆరోగ్య కళాశాల నుండి వర్చువల్ విధానంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ డే కేర్ సెంటర్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు... క్యాన్సర్ అనేది ప్రమాదకరమైన వ్యాధి అని ప్రజలకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన లేకపోవడంతో వ్యాధి నిర్ధారణకు ఆలస్యం జరగడం చికిత్స అందించడంలో జాప్యం కారణంగా చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి సంఘటనలు ఇకమీదట జరగకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో క్యాన్సర్ ఎలిమిషన్ ప్రోగ్రాం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమానికి అడ్వైజర్ గా రాష్ట్రానికి చెందిన ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ నూరి దత్తాత్రేయులను నియమించిందని అన్నారు. ఆయన తెలంగాణ రాష్ట్రం క్యాన్సర్ వ్యాధి నియంత్రణలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్న నమ్మకాన్ని మంత్రి ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన క్యాన్సర్ డే కేర్ సెంటర్లు లో రోగులకు సమయానుకూలమైన స్క్రీనింగ్ పరీక్షలు రేడియేషన్ పాజిటివ్ కేర్ వంటి సేవలు అందుబాటులోకి వస్తాయి అన్నారు. ఉదయం డే కేర్ సెంటర్కు వచ్చిన రోగి సాయంత్రానికి ఇంటికి చేరుకునేలా అన్ని రకాల క్యాన్సర్ కు సంబంధించిన చికిత్సలు డే కేర్ సెంటర్లలో ఆర్థికంగా ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. త్వరలో అన్ని జిల్లాలలో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ వాహనాలను సైతం అందుబాటులోకి తెనున్నట్లు మంత్రి తెలిపారు. మొబైల్ స్క్రీనింగ్ వాహనాలతో వైద్య నిపుణులు గ్రామాలలోకి వెళ్లి ప్రజలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం ద్వారా క్యాన్సర్ వ్యాధి ప్రారంభ దశలో గుర్తించి మెరుగైన చికిత్స అందించే వెసులుబాటు కలుగుతుందన్నారు. దీంతో క్యాన్సర్ మరణాలను తగ్గించవచ్చు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిమ్స్, ఎంజీఎం ఆసుపత్రులలో 80 పడకల క్యాన్సర్ ప్రత్యేక విభాగాలు కొనసాగుతున్నాయని ,త్వరలో వరంగల్ సంగారెడ్డి ఖమ్మం మహబూబ్నగర్ జిల్లాల్లో రేడియేషన్ బంకర్లతో కూడిన క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేసున్నట్లు మంత్రి తెలిపారు. లినర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషలపై శిక్షణకు ఒప్పందం: రాష్ట్రంలో ప్రతి ఏటా 3,000 మంది నర్సింగ్ విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు రాష్ట్రంలో ఇప్పటికే 35 బిఎస్సి నర్సింగ్ కళాశాలలో 183 జీఎన్ఎం నర్సింగ్ కళాశాలలు పనిచేస్తున్నాయన్నారు. నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషలపై జర్మన్ ఇంగ్లీష్ భాషలతో సహా విదేశీ భాషల్లో శిక్షణ ఇవ్వడం కోసం ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిట తో వైద్య ఆరోగ్యశాఖ ఒప్పందం చేసుకుందన్నారు. ఈ ఒప్పందం వల్ల నర్సింగ్ విద్యార్థులకు నర్సింగ్ శిక్షణతో పాటు విదేశీ భాషలపై పట్టు సాధించేలా ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ అధ్యాపకులు విదేశీ భాష పై శిక్షణ ఇస్తారన్నారు. ఈ శిక్షణతో నర్సింగ్ విద్యార్థులకు విదేశాలలో ఉద్యోగ అవకాశాలు మమెరుగుపడతాయన్నారు . రాష్ట్రానికి చెందిన నర్సింగ్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి సేవలు అందించేలా నైపుణ్యాన్ని సాధిస్తారని ఇది వైద్య ఆరోగ్య రంగానికి కొత్త దిశను చూపుతోందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జడ్చోంగ్తా, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నరేంద్ర కుమార్, డైరెక్టర్ అఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్ర కుమార్, అడిషనల్ డీఎంఈ డాక్టర్ వాణి, డైరెక్టర్ ఆఫ్ ఎం.ఎన్.జే కాన్సర్ హాస్పిటల్ డాక్టర్ శ్రీనివాసులు , జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, టీ జీ ఐ ఐ సీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) వైద్య కళాశాల అధ్యాపకులు,జి జి హెచ్ సూపరింటెండెంట్,వైద్యులు ,నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పకూలిన లింగంపల్లి ఆశ్రమ పాఠశాల.

- ఆందోల్ ఎమ్మెల్యే.




**మునిపల్లి సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):-** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని టీ లింగంపల్లి ఆశ్రమ పాఠశాల హాస్టల్ బిల్డింగ్ కుప్పకూలిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. భారీ వర్షాలకు గోడలన్నీ తడిసి కుప్పకూలినట్టు అర్థమవుతుంది. ఇటువంటి సమయంలో భారీ వర్షాలు పడిన సమయంలో పాతకాలం నాటి కట్టడాలను వాటి సామర్థ్యాన్ని పరీక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ భవనం కుప్పకూలిందనేది చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. స్కూలు నడుస్తున్న సమయంలో హాస్టల్ భవనం కూలిపోవడంతో పిల్లలకు ఎటువంటి ప్రాణహాని జరగలేదు. ఇప్పటికైనా ప్రభుత్వ హాస్టల్లో శిథిలావస్థకు చేరిన భవనాల లిస్టు తయారుచేసి వాటి సామర్థ్యాన్ని పరీక్షించి అక్కడి విద్యార్థులని ఉంచడమా లేదా తరలించడం లాంటి ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గాయపడిన ముగ్గురు విద్యార్థులు జహీరాబాద్ హాస్పిటల్ లో చేసిత్స పొందుతున్నారని తెలిసింది మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించాలని డిమాండ్.

# నూతనంగా నియమితులైన టెలిఫోన్ అడ్వైజర్ కమిటీసభ్యులకు ఘనంగా సన్మానం

-జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ శెట్కారకు ధన్యవాదాలు

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రభు గౌడ్



**సంగారెడ్డి , సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** నూతనంగా నియమితులైన టెలిఫోన్ అడ్వైజర్ కమిటీసభ్యులను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక వైయస్సార్ భవన్ లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుపు నిజమైన అడ్వైజర్ కమిటీ సభ్యులకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రభు గౌడ్ శాలువాలతో పూలమాలతో సత్కరించారు .ఈ సందర్భంగా ప్రభు గౌడ్ మాట్లాడుతూ తమ సంఘ నాయకులకు ఇలాంటి పదవులు సంతోషకరమాని అన్నారు. ఇందుకు అన్ని విధాలుగా సహాయాసహకారాలు అందించిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శట్కార్ కు అయన ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ మెంబర్ లుగా నియమించబడిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ మరియు అడ్వకేట్ వారిని బీసీ సంక్షేమ సంఘం ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు ప్రభు గౌడ్ ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామి ముఖ్య సలహాదారులు చంద్రయ్య స్వామి, నాయకులు అశోక్ బాబు , శ్రీనివాస్ పాండురంగము, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# తన సాహిత్యంతో తెలంగాణ భాషలోని మాధుర్యాన్ని ప్రపంచానికి చాటిన మహాకవి “కాలోజి”

ఆర్డిఓ జయ చంద్రారెడ్డి



**తూప్రాన్ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 09**

తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజాకవి, తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని, తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని తూప్రాన్ ఆర్ డి ఓ జయ చంద్రారెడ్డి అన్నారు.తూప్రాన్ ఆర్ డి ఓ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు కాళోజీ నారాయణరావు 111వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్డిఓ జయ చంద్రారెడ్డి కాళోజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ కాళోజి తెలంగాణ భాషకు అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ ప్రసంగించారు. కాళోజీ 1914 సెప్టెంబర్ 9న కర్ణాటకలోని బీజాపూర్ జిల్లాలోని రట్టిహళ్లి గ్రామంలో జన్మించారని, వారు తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ భాషలలో కవిత్వం రాశారని, వారికి 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ అందుకున్నారని, వారి జన్మదినన్నే తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా గౌరవించిందని తెలియజేశారు.

# మిషన్ శక్తి,జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 10-రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**సంగారెడ్డి , సెప్టెంబర్ 9 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం లో భాగంగా 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఇష్ట జూనియర్ కళాశాల, సంగారెడ్డి లో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సౌజన్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ -జువెనైల్ జస్టిస్ యాక్ట్, పోక్సో యాక్ట్ వంటి బాలల రక్షణ చట్టాల ప్రాముఖ్యతను వివరించారు. సైబర్ క్రైమ్స్, ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియా ప్రభావాలు గురించి అవగాహన పెంచి, బాధ్యతాయుతంగా టెక్నాలజీ వినియోగించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని హెచ్చరించి, అలాంటి అలవాట్లను దూరం పెట్టాలని సూచించారు. టీనేజ్లో ఎదురయ్యే ఆకర్షణలు, మానసిక ఒత్తిళ్లు వంటి సమస్యలను సకాలంలో పరిష్కరించుకోవాలని, కౌన్సెలింగ్ సేవలు వినియోగించుకోవాలని సలహా ఇచ్చారు. విద్యార్థులు తమ కెరీర్ లక్ష్యాలు స్పష్టంగా సెట్ చేసుకొని క్రమశిక్షణ, కష్టపడి చదవడం ద్వారా విజయాన్ని సాధించాలని ప్రేరేపించారు. పిల్లల వివాహ నిషేధ చట్టం, మహిళల రక్షణ చట్టాలు గురించి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయం, అవగాహన శిబిరాలు, 1098 చైల్డ్లైన్ సహాయ సేవలు వంటి కార్యక్రమాలను వినియోగించుకోవాలని విద్యార్థులను కోరారు. లింగ సమానత్వం, మహిళా సాధికారత సమాజ అభివృద్ధికి కీలకమని గుర్తుచేశారు. కార్యక్రమం అనంతరం అధికారులు, విద్యార్థులు "సెల్ఫీ ఫోటో బూత్" లో పాల్గొన్నారు. అదే విధంగా మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేసి, యువత ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు కట్టుబడి ఉండాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇష్ట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవి కుమార్, నర్సింలు, ఎక్సిబిషన్ దిలీప్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి గురుకుల పాఠశాల పాత డార్మెటరీ బ్లాకుకూలిన ఘటనలో విద్యార్థులు సురక్షితం

జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య
ప్రమాదం జరిగిన వెంటనే హుటాహుటిన లింగంపల్లి పాఠశాలకు చేరిన కలెక్టర్ .
పాఠశాలలో చేపట్టిన ఎస్ డి ఆర్ హెచ్ బృందం సహాయక చర్యలను పర్యవేక్షణ
రూ.7 కోట్లతో నూతన భవనం నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు
ప్రమాదకరమైన భవనాల వైపు విద్యార్థులు వెళ్లకుండా కౌన్సిలింగ్
అందుబాటులో ఉన్న సురక్షితమైన గదుల్లో తరగతులు, హాస్టల్ ఏర్పాటు.



**సంగారెడ్డి , సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :-మునిపల్లి మండలం లోని తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్కూల్ యొక్క పాత డార్మిటరీ బ్లాక్ మంగళవారం మధ్యాహ్నం కూలిన ఘటనలో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేదని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన కలెక్టర్ లింగంపల్లి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎస్ డి ఆర్ హెచ్ బృందం చేపట్టిన సహాయక చర్యలను కలెక్టర్ పర్యవేక్షించారు. తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న మునిపల్లి మండలం, లింగంపల్లి గురుకుల పాఠశాలలో 1984లో నిర్మించిన పాత హాస్టల్ భవనంలో మంగళవారం మధ్యాహ్నం గోడ కూలిన ఘటన చోటుచేసుకుంది . విషయం తెలిసిన వెంటనే కలెక్టర్ ప్రావిణ్య హుటాహుటిన గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి ఇంటర్ వరకు సుమారు 601 మంది విద్యార్థులు చదువుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో విద్యార్థులంతా తరగతి గదిలో ఉండడంతో, పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. ఆ సమయంలో హాస్టల్ భవనం పక్కగా వెళుతున్న ముగ్గురు విద్యార్థులు ఈ ఘటనలో స్వల్పంగా గాయాలయ్యాయని , వారికి జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో ఎస్డిఆర్ఎఫ్ బృందం కూలిన మట్టి తొలగింపు మట్టి శిఖరాల కింద ఉన్న విద్యార్థుల ట్రంకు బాక్సులు వ్యక్తిగత సామాగ్రిని సురక్షితంగా బయటకు తీస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రమాదకరమైన శిథిలావస్థకు చేరిన భవనాల వద్దకు వెళ్లకుండా కౌన్సిలింగ్ కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు విద్యార్థులకు తాత్కాలికంగా వసతికి ఇలాంటి ఇబ్బందులు లేవని అందుబాటులో ఉన్న తరగతి గదులు మరియు హాస్టల్ గదుల్లో తాత్కాలిక వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంజనీరింగ్ శాఖ (ఈ ఈ డబ్ల్యు ఐ డి సి) అధికారులు సంఘటనా స్థలంలో పాడైన భవనాలను కూల్చివేయడం , వినియోగించటానికి వీలుగా వుండే గదులకు తక్షణ మరమ్మతులు చేపట్టడం లాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు . రాత్రి సమయంలో పనులు కొనసాగేందుకు తాత్కాలికంగా లైటింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గురుకుల పాఠశాలకు నూతన హాస్టల్ భవన నిర్మాణం కోసం రూ .7 కోట్లతో ప్రభుత్వానికి ఆమోదం కోసం ప్రతి పనులకు సమర్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు . ప్రస్తుతం పాఠశాలల్లో పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని విద్యార్థుల భద్రతకు ఎలాంటి సమస్యలు లేవని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

## మండల స్థాయి క్రీడాల్లో సత్తా చాటిన కద్వల్ విద్యార్థులు





**సిర్గాపూర్ సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల స్థాయిలో ఎస్.జీ.ఎఫ్ 69 గేమ్స్ (క్రీడలు) విజేతలుగా కద్వల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్ 14 ఖో-ఖోలో విద్యార్థులు మొదటి స్థానం గెలుపొందారు. అండర్ 17 ఖో-ఖో బాలికలు రెండవ స్థానం సాధించారు. అండర్ 17 ఖో-ఖో, కబడ్డీలో రెండవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఎంఈవో నాగారం శ్రీనివాస్ ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కద్వల్ జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయబృందం ప్రభాకర్, రవికుమార్, విద్యార్థిని- విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు వెంకటేశం అభినందించారు.

## స్వామివారి హుండీ ఆదాయం 6,42,043



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 09:** శ్రీ సహకార ఆంజనేయ స్వామి వారి దేవస్థానములో 6 నెలల హుండీ లెక్కింపు చేయడం జరిగింది, ఆరు నెలలకు గాను రూ.6,42,043 రూపాయలు హుండీ ఆదాయం వచ్చింది అని దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు, దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ, ఈవో శ్రీనివాస్ తెలిపారు, ఈ కార్యక్రమం చిన్నగొట్టిముక్క గ్రామస్థులు నారాయణ రావు, నర్సింగరావు, కిషన్ రావు, చంద్రయ్య రావు, పాపయ్య భక్తులు, శివకేశవ సమితి గ్రూప్ వారి ఆధ్వర్యంలో హుండి లెక్కింపు జరిగినది

## 5 నెలలుగా అందని మిషన్ భగీరథ కార్మికుల జీతాలు



**రాయికోడ్ సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి)** 5 నెలలుగా జీతాలు అందక మిషన్ భగీరథ కార్మికులు అవస్థలు పడుతున్నారు. మండల పరిధిలో గలా పాంపాడ్ మిషన్ భగీరథ కార్మికులకు 5 నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని కార్మికులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు.దాంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన చెందుతున్నారు.వేతనాలు చెల్లించండి అంటూ పలు మార్లు అధికారులకు,కాంట్రాక్టర్లకు విన్నవించుకున్న కనికరం లేకుండా మమ్మల్ని విధులను నుంచి తొలగించి వేరే కార్మికులను తీసుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. అధికారులు వెంటనే మా పై దయతలచి సకాలంలో మా వేతనాలు చెల్లించాలని అధికారులను, కాంట్రాక్టులను విజ్ఞప్తి చేస్తున్నామని వారు కోరారు.

# అధికారుల నిర్లక్ష్యం వల్లే కూలిన భవనం

-శిథిలావస్థకు చేరిన భవనాల లిస్టు తయారుచేసి, వాటి సామర్థ్యాన్ని పరీక్షించాలి.

-ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**అందోలు, సెప్టెంబర్09, (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలోని టీ.లింగంపల్లి ఆశ్రమ పాఠశాల హాస్టల్ బిల్డింగ్ కుప్పకూలిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. భారీ వర్షాలకు గోడలన్నీ తడిసి కుప్పకూలినట్టు ప్రాథమిక పరిశీలనలో తేలింది. భారీ వర్షాలు పడిన సమయంలో పాతకాలం నాటి కట్టడాలను వాటి సామర్థ్యాన్ని పరీక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ భవనం కుప్పకూలిందని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ విమర్శించారు. ఈ సందర్భంగా వారు ఘటనపై స్పందిస్తూ అదృష్టవశాత్తు భవనం కూలిపోయిన సమయంలో హాస్టల్లో పిల్లలు లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పిందని అన్నారు. స్కూలు నడుస్తున్న సమయంలో హాస్టల్ భవనం కూలిపోవడంతో పిల్లలకు ఎటువంటి ప్రాణహాని జరగలేదు. శిథిలావస్థకు చేరిన భవనంలో విద్యార్థులకు వసతులు కొనసాగించడం దురదృష్టకరం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ వంటి శిథిలావస్థకు చేరిన భవనాల లిస్టు తయారుచేసి, వాటి సామర్థ్యాన్ని పరీక్షించాలని సూచించారు. ఒకవేళ ఆ భవనం నివాసయోగ్యమైనది కాదని తేలితే అక్కడి విద్యార్థులను మరో చోటికి తరలించడం లాంటి ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాయపడిన ముగ్గురు విద్యార్థులు జహీరాబాద్ హాస్పిటల్ లో చేసిత్స పొందుతున్నారని తెలిసిందని, వారికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించాలని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

# ధర్మ సంరక్షణకు మహా యజ్ఞం

భక్తిశ్రద్ధలతో లక్ష జపం

వైభవంగా శివపార్వతుల కళ్యాణం

వేదమంత్రాలతో ఆలయ పరిసరాలు



జహీరాబాద్, సెప్టెంబర్ 09( ప్రజా జ్యోతి న్యూస్ ) ఝరాసంగం విశ్వంలోని సకలప్రాణి కోటికి మృత్యు భయం తొలగి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భగవంతుని, రైతులకు పుష్కలమైన పంటలు పండాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మహా మృత్యుంజయ యజ్ఞం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి, మహా మండలేశ్వర్ డా.సిద్దేశ్వరానంద గిరి మహారాజ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10:55 గోపూజ, గణపతి పూజ, యాగశాల ప్రవేశం, 11:15 గంటలకు మృత్యుంజయ మహా యజ్ఞం ప్రారంభించారు. వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు "ఓం త్రయంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం ఉర్వారుకమివ సార్లు జపించారు. 12:58 నిమిషాలకు భక్తులు, అర్చకులు మృత్యుంజయ మహా యజ్ఞాన్ని పూర్ణాహుతి, మహా మంగళ నిర్వహించారు. యజ్ఞానికి బీదర్ సౌత్ ఎమ్మెల్యే డాక్టర్ శైలేందర్ బెల్దాలే మరియు. డా. ఎస్.ఎస్ శివయ్య స్వామిహీరేమటం అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వారికి పీఠాధిపతులు, ఉత్సవ కమిటీ సభ్యులు పూలమాల శాలులకు సన్మానించారు. తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు మహారాష్ట్ర కర్ణాటక భక్తులు యజ్ఞానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందినిశ్రీగిరి మాత, రాజయోగి రాచయ్య స్వామి నీల వెంకటేశం పాండయ్య.వైదిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**నంగునూరు, సెప్టెంబర్ 09, (ప్రజా జ్యోతి):-** మండల పరిధిలోని నర్మెట గ్రామానికి చెందిన లింగంపల్లి మల్లవ్వ గుండెపోటుతో మృతి చెందగా బి ఆర్ ఎస్ నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. మల్లవ్వ మృతి చెందిన విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ అజిత్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆదేశాలతో తక్షణ సహాయంగా ఐదు వేల రూపాయలు అందించారు. కుటుంబసభ్యులకు అండగా ఉంటామని అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో జాప శ్రీకాంత్ రెడ్డి, అబ్దుల్ అజిత్,శనిగరం బాబు, నాయిని రవీందర్ రెడ్డి , కూతురు రాజిరెడ్డి, నార్లాపురం శ్రీనివాస్ ,పుప్పాల నారాయణ గందమాల కుమార్ , గందమాల శ్రీకాంత్ ,గోనేపల్లి రాములు, లింగంపల్లి బాబులు ఉన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

తూప్రాన్ సిఐ రంగాకృష్ణ




**తూప్రాన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 09** ఈ నేల 13న మెదక్ న్యాయస్థానం వద్ద జరుగుతున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని తూప్రాన్ సిఐ రంగా కృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. తూప్రాన్ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో రాజీ అయ్యే అన్నికేసులను మెదక్ కోర్ట్( జె ఎఫ్ సి ఎం )లో న్యాయమూర్తుల సమక్షంలో పరిష్కరిస్తారన్నారు.ఈ లోక్ అదాలత్ లో తమ మీద కానీ, తమకు తెలిసిన వాళ్లెవరిపైన కానీ, తమ బంధువులమీద కానీ ఏదైనా కేసులున్నట్లైతే వాటిని రాజీ చేసుకోవచ్చన్నారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, భూతగాదాలకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబతగాదాలు, బ్యాంకులావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. కక్షిదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పాత భవనాన్ని కూల్చివేసి అదే స్థలం లో 273. 40 కోట్లతో కొత్త గా 500 పడకల నూతన భవనాన్ని నిర్మించేందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా శంకుస్థాపన



**సంగారెడ్డి , సెప్టెంబర్ 9 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో పర్యటించారు . సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పాత భవనాన్ని కూల్చివేసి అదే స్థలం లో 273. 40 కోట్లతో కొత్త గా 500 పడకల నూతన భవనాన్ని నిర్మించేందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా శంకుస్థాపన చేశారు . నిర్మాణ పనులు చేపట్టేందుకు ఇంజినీరింగ్ అధికారులు , వైద్య శాఖ అధికారులతో క్షేత్ర స్థాయి లో మంత్రి దామోదర్ రాజనర్సింహా పర్యటించి దిశానిర్దేశము చేశారు . ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , అదనపు డా . వాణి , ఇంజినీరింగ్ అధికారులు రవీందర్ రెడ్డి , రెవిన్యూ , మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు .

# ప్రభుత్వం ప్రాధాన్య రంగాలకు రుణాల పంపిణీలో వేగం పెంచాలి

: ఆర్ .డి.మాధురి అదనపు కలెక్టర్.

సంక్షేమ పథకాల అమలులో బ్యాంకుల పాత్ర కీలకం

అదనపు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్స్ సమావేశం.




**సంగారెడ్డి , సెప్టెంబర్ 9 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్న సంక్షేమ పథకాలకు బ్యాంకు రుణాల పంపిణీ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని బ్యాంకు కంట్రోలర్ల, ప్రభుత్వ అధికారులతో ఎల్డిఎం నర్సింగరావు కన్వీనర్ గా వ్యవహరించి 2025 మూడవ త్రైమాసికానికి సంబంధించిన డిసిసి డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. కింద రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తున్న పీఎం జెడివై, పి ఎం జె జె వై, పి ఎం ఎస్ బి వై, ఏపీ వై పథకాలలో ప్రజలు అత్యధిక సంఖ్యలో చేరాలా చూడటం, మహిళా శక్తి రుణాలకు బ్యాంకర్లు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జూన్ 2025 నాటికి పంట రుణ లక్ష్యం 617.63 కోట్లు కాగా ఇప్పటివరకు 75.57% రుణాలు పంపిణీ చేసినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు వ్యవసాయ రుణాలు 11 52.92 కోట్లు కాగా రంగ రుణాలు 25 31.39 కోట్లు బాగా 96.58% రుణాలు పంపిణీ చేసినట్లు మొత్తం అడ్వాన్సులు 54 51. 81 కోట్లు కాగా ఇప్పటివరకు 93.42% పంపిణీ చేసినట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. జి జిల్లాలో గృహ రుణాలు, విద్య రుణాలు ఎమ్ ఎస్ ఎం ఈ రుణాలు, స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించారు వారి వ్యాపార పరిమితులు లక్ష్యాలు మరియు విజయాలను ఈ సమీక్ష సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ ఏజీఎం చేతన్ కోరిక అన్ని బ్యాంకర్లకు కేటాయించిన గ్రామాల్లో జనరక్ష పథకాలపై ప్రచారాన్ని నిర్వహించాలని ఈ పథకాలు ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి అత్యధిక సంఖ్యలో ప్రజలు ఈ పథకాలలో చేరి లబ్ధి పొందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. రి బికేవైసీ,అన్ ఆపరేటివ్ ఖాతాల గురించి ఖాతాదారులకు సమాచారం అందజేయాలన్నారు. ఈ సందర్భంగా నాబార్డ్ ఏజీఎం ఎంవీ కృష్ణ తేజ అన్ని బ్యాంకర్లకు వ్యవసాయ మౌలిక సదుపాయాల రుణాలు కేసీసీ, పశుసంవర్ధక శాఖ, మత్స్యకార రుణాల కింద అర్హత ఉన్న లబ్ధిదారులందరికీ రుణాలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ సీఈవో శ్రీనివాస్ శ్రీనివాస్ , ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ల అధికారులు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి జెడ్పి సీఈఓ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ

- ఘనంగా ఏక్ పేడ్ మేక్ నామ్ కార్యక్రమం
- చెట్లే జీవరాశి కి మనుగడ




**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 09 ( ప్రజా జ్యోతి)** మొక్కల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్ సూచించారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం దుబ్బాక పట్టణ శివారులోని దుంపలపల్లికి వెళ్లే చెరువు కట్ట రహదారిపై నిర్వహించిన "నాటుదాం ఒక మొక్క- అమ్మ పేరు మీద" (ఏక్ పెడ్ మాకే నామ్) కార్యక్రమంలో ఆయన పాల్గొని, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ లో విధులు నిర్వహిస్తున్న 100 మందికి పైగా ఉద్యోగులు, సిబ్బంది ఒక్కొక్కరు ఒక్కో మొక్కను నాటి, వాటికి ట్రీ గార్డులను అమర్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... మున్సిపల్ లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో, ఇతర కార్యాలయాల్లో నేడు నాటేందుకు అవసరమైన మొక్కలను మున్సిపాలిటీ కార్యాలయం నుంచే పంపిణీ చేశామన్నారు. మొక్కలతోనే మానవ మునగడ సాధ్యమవుతుందని, చెట్టే జీవరాశి మనుగడకు ఆధారమని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు



**సిద్దిపేట రూరల్ , సెప్టెంబర్ 9, (ప్రజాజ్యోతి) :** ప్రజాకవి కాళోజీ నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకుని గుర్రాలగొంది సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమ అధ్యక్షులు ఏ. దుర్గారెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష మాధుర్యం అపూర్వమైందని, అందులో తెలంగాణ భాషా యాస ప్రత్యేకత కలిగినదని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఈ యాసను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, :మాతృభాషలోని మాధుర్యం మరే భాషలోనూ దొరకదని విద్యార్థులకు హితబోధ చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల వేషధారణలు, నృత్య ప్రదర్శనలు చేసి తెలంగాణ యాస అందాలను ప్రతిబింబించారు. అదేవిధంగా బతుకమ్మను పేర్చి భక్తిశ్రద్ధలతో ఆడిపాడారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కలిసి వేడుకలను విజయవంతం చేశారు.

## నాటిన మొక్కలను సంరక్షించాలి

పోలీస్ కమిషనర్ బి.అనురాధ



**చిన్నకోడూరు సెప్టెంబర్09 (ప్రజాజ్యోతి)** మొక్కలు నాటడం కాదు నాటిన మొక్కలను కంటికి రెప్పలా సంరక్షించాలని పోలీస్ కమిషనర్ అనురాధ సూచించారు. వనమహోత్సవం ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలోలో భాగంగా పెద్ద కోడూరు గ్రామ శివారులోని సిఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ భావితరాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని నాటిన మొక్కలకు జియో ప్యాకింగ్ చేయాల్సిన బాధ్యత మొక్క నాటిన సదరు ఉద్యోగిది అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి మొక్కలు ఎంతగానో ఉపయోగపడతాయని అందులో భాగంగానే సిబ్బందితో కలిసి 1250 మొక్కలను నాటడం జరిగిందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలను నాటాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలన్నీ పచ్చదనంతో పరిఢవిల్లాలని ఆదేశాలు ఇచ్చారు. నేటి మొక్కలే రేపటి వృక్షాలని ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సిహెచ్ కుషాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణ చందర్, రాజేష్, విష్ణు ప్రసాద్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, ఎస్బి ఎస్ఐలు బాలకృష్ణ, మహేష్, ఆర్ఎస్ఐలు పుష్ప, బాలకృష్ణ, సాయి ప్రసాద్, సాయి చరణ్, రంజిత్, సీసీ నితిన్ రెడ్డి, చిన్నకోడూర్ ఎస్ఐ సైఫ్ అలీ, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు, పిల్లల రక్షణకు సమన్వయం అవసరం

-పోలీస్ కమిషనర్ డా. అనురాధ



**సిద్దిపేట, సెప్టెంబర్ 9, (ప్రజాజ్యోతి):**మహిళలు, పిల్లల భద్రత కోసం షీటీం , భరోసా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ సూచించారు. మంగళవారం భరోసా సెంటర్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ గుడ్ టచ్, బాడ్ టచ్‌పై పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు . హాట్‌స్పాట్స్‌ను రోజుకు పలుమార్లు సందర్శించి వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు . మహిళలు, బాలికలు మౌనం వీడి ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. భరోసా సెంటర్ ద్వారా ఇప్పటివరకు యాభైయేడు కేసుల్లో నూట ఇరవై మంది బాధితులకు నలభై లక్షల తొంభై రెండు వేల ఆర్థిక సహాయం అందించబడిందని వెల్లడించారు. పోక్సో, అత్యాచారం కేసుల్లో బాధితులకు తక్షణ సహాయం, కౌన్సిలింగ్, న్యాయపరమైన సలహాలు అందించాలన్నారు.సఖి సెంటర్‌ను సందర్శించిన ఆమె, వరకట్న వేధింపుల కేసుల్లో కౌన్సిలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏబి దుర్గ, భరోసా సెంటర్ సిబ్బంది, శీటీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సమస్య...రైతుల గోస

- చేర్యాల రహదారి పై రైతుల రాస్తారోకో
- వ్యవసాయ అధికారులపై రైతుల తీవ్రఆగ్రహం

**చేర్యాల, సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):** సకాలంలో యూరియా బస్తాలు అందకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేర్యాల మండల రైతులు మంగళవారం సిద్దిపేట - జనగామ జాతీయ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్ రావుపై అవినీతి ఆరోపణలు చేస్తూ ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం సకాలంలో యూరియా బస్తాలు అందించడం లేదని రైతులు ఆరోపించారు.వచ్చిన యూరియా బస్తాలను ఏవో భోగేశ్వర్ రావు పక్కదోవ పట్టిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి తీసుకున్న టోకెన్లకు యూరియా బస్తాలు ఇవ్వడం లేదని రైతులు వాపోయారు.సహాయం కోసం ఏవో భోగేశ్వర్ రావుకు ఫోన్ చేస్తే దురుసుగా మాట్లాడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.జాతీయ రహదారిపై గంటపాటు రాస్తారోకో కారణంగా వాహన రాకపోకలు స్తంభించాయి.ప్రభుత్వం, వ్యవసాయ అధికారికి వ్యతిరేకంగా నినాదాలతో ధర్నా ప్రాంతం దద్దరిల్లింది.చేర్యాల సీఐ ఎల్. శ్రీను, ఎస్సై నవీన్ రైతులను



శాంతింపజేసేందుకు ప్రయత్నించారు. జిల్లా వ్యవసాయ అధికారి రాధిక సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడారు.యూరియా అవకతవకలపై విచారణ జరుపుతామని, మండలాల వారిగా రైతులకు సరిపడా యూరియా అందేలా చూస్తామని, టోకెన్ ఉన్న రైతులకు సాయంత్రం లోగా యూరియా అందేలా చర్యలు తీసుకుంటామని తెలుపడంతో రైతులు ధర్నాను విరమించారు.

# నేటి మొక్కలు రేపటి జీవనాధారం

-ఉత్సాహంగా సాగిన ఒక్కో ఉద్యోగి ఒక్కో మొక్క
-మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ , సిపి

సిద్దిపేట , సెప్టెంబర్ 9, (ప్రజాజ్యోతి):జిల్లా వ్యాప్తంగా ఒక్కో ఉద్యోగి ఒక్కో మొక్క కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభమైంది. ఏక్ పెడ్ మా కె నామ్ అనే స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.మంగళవారం ఉదయం తొమ్మిది గంటల ముప్పై నిమిషాలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పదముూడు వేల తొమ్మిది వందల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఒక్కొక్కరు ఒక్కొక్క మొక్కను నాటారు. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, గ్రామ పంచాయతీలు మరియు మున్సిపాలిటీల సహకారంతో నిర్వహించారు.జిల్లా కలెక్టరేట్ ఆవరణలో అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ హైమావతి మొక్క నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే విస్తృత వనరక్షణ అవసరమన్నారు . ఒక్కో ఉద్యోగి ఒక్కో మొక్క నాటితే, అది పెద్ద ఉద్యమంగా మారుతుందని ఉద్యోగులదేనని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం సజావుగా జరిగేలా ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు బాధ్యత వహించారని తెలిపారు. ప్రకృతి కాపాడుకుంటే భవిష్యత్తరాలకు మంచి



వాతావరణాన్ని అందించవచ్చన్నారు. అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ మాట్లాడుతూ జిల్లాలోని పదముూడు మూడు వేల ఏడు వందల తొంభై ఎనిమిది మంది, పోలీస్ అధికారులు పదిహేను వందల మంది ఈ కార్యక్రమములో పాల్గొన్నారన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో కూడా విస్తృతంగా మొక్కలు నాటారు .పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ సిఏఆర్ హెడ్ క్వార్టర్ పెద్దకోడూర్ శివారు, సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్, భరోసా సెంటర్, సఖి సెంటర్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనాటి మొక్కలే రేపటి వృక్షాలు. ప్రతి ఉద్యోగి తల్లి పేరుతో ఒక మొక్కను నాటడం గర్వకారణం. నాటిన మొక్కలను కాపాడటం మనందరి బాధ్యత అన్నారు.కమిషనరేట్ పరిధిలో పన్నెండు వందల యాభై మొక్కలు నాటారు.

# కాళోజీ జీవితం ప్రజలకు ప్రేరణ

-అదనపు డీసీపీ అడ్మిన్ సిహెచ్ కుశాల్కర్



సిద్దిపేట , సెప్టెంబర్ 9, (ప్రజాజ్యోతి) : అన్యాయం ఎక్కడ జరిగినా ఎదిరించడం కాళోజి నైజమని, నిజాయితీతో జీవించినందుకే విశ్వమానవుడుగా చరిత్రలో నిలిచారని అదనపు డీసీపీ అడ్మిన్ సిహెచ్ కుశాల్కర్ తెలిపారు . కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా కమిషనర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ సిహెచ్. కుశాల్కర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ తన కలంతో ఎన్నో కవితలు రాసి ప్రజలకు ప్రేరణనిచ్చారని, మానవతావాది, ఓదార్పునిచ్చే వ్యక్తిగా తెలుగు సాహిత్యం, సమాజానికి చిరస్మరణీయుడిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరిండెంట్లు ఫయాజుద్దీన్, వెంకటేశ్వరరావు, నిమ్మల అలీషా, సిసిఆర్బి ఎస్ఐ అపూర్వ రెడ్డి, ఎస్బి ఏఎస్ఐ పద్మారావు, సీసీ నితిన్ రెడ్డి, కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని పుష్పగుచ్చాలు వేసి నివాళు లర్పించారు.

## గ్రూప్స్ పరీక్షలపై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు



**సిద్దిపేట, సెప్టెంబర్ 9, (ప్రజాజ్యోతి):**గ్రూప్స్ పరీక్షల నిర్వహణలో అవకతవకలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టుగా నిలిచిందని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మేరుగు మహేష్, జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారాలు, అబద్ధాలతో నిరుద్యోగుల్లో విషం నింపిందని , ఉద్యమం ద్వారా సాధించిన తెలంగాణలో మళ్ళీ నీళ్లు, నిధులు, ఉద్యోగాలను వృధా చేస్తోందని విమర్శించారు.కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేసి, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొందరపాటుగా పరీక్షలు నిర్వహించిందని,పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న కారణంగా స్వయంగా హైకోర్టు ఫలితాలను రద్దు చేయడం ఆ ప్రభుత్వ అసమర్థతను స్పష్టంగా చూపిందని తెలిపారు.వెంటనే మొత్తం పరీక్షలను రద్దు చేసి, నూతనంగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ పట్టణ సమన్వయకర్త ఇరుగంటి రమేష్, పట్టణ ఉపాధ్యక్షులు రాగరం రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి మైలారం వంశీ, యువజన నాయకులు గాదగోని సాయి చరణ్ గౌడ్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, చిలపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మానవుడి మనుగడకు చెట్లు దోహదం



**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):-** మానవుని మనుగడకు, ఆయుష్షు ప్రమాణానికి చెట్లు ఎంతగానో దోహదపడతాయని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జంగపల్లి వెంకట నరసయ్య అన్నారు. మంగళవారం నాడు జయశంకర్ గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏక్ పేడ్...మాకే నామ్..వన్ ఎంప్లాయ్...వన్ ప్లాంట్ కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షతః చెట్లను నాటడం వలన వర్షాలు సమృద్ధిగా కురవడమే కాకుండా వాతావరణ కాలుష్యాన్ని కూడా సమతుల్యంగా ఉంచుతుందని అన్నారు. చెట్ల వలన అనేక లాభాలు ఉన్నాయని, మానవుడికి ఆక్సిజన్ అందించడమే కాకుండా కలపకు, పక్రృతి రమణీయానికి, గృహోపకరణ వస్తువులకు, మిగతా అనేక అవసరాలకు చెట్లు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. క్రీడా శాఖ సిబ్బంది అకాడమీ విద్యార్థులు సుమారు 40 మంది పైగా పాల్గొనగా ఒక్కో ఉద్యోగి..ఒక మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ సిబ్బంది వెంకటేశ్వరులు, జైన్ వెంకట్, అకాడమీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ బాయ్స్ హాస్టల్ ను తనిఖీ చేసిన

దిశా టీం సభ్యులు. బాగన్న గారి రవీందర్ రెడ్డి.

దౌల్తాబాద్ సెప్టెంబర్ 09: ప్రజా జ్యోతి ఎస్సీ ఎస్టీ బాయ్స్ హాస్టల్ ను తనిఖీ చేసిన జిల్లా అభివృద్ధి పర్యవేక్షణ కమిటీ (దిశా) సభ్యులు భాగన్నగారి రవీందర్ రెడ్డి తనిఖీ చేశారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో నీ ఎస్సీ ఎస్టీ బాయ్స్ హాస్టల్ దౌల్తాబాద్ మండల పరిధిలోని దీపాయంపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను సందర్శించి, నిర్వాహణ నాణ్యత, పరిసరాల పరిశుభ్రత, భోజన నాణ్యత ఇతర స్థితిగతులపై సిబ్బందిని విద్యార్థినీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కు ఎప్పటికప్పుడు మంచి ఆహారాన్ని అందజేయాలని వారికి తగు సూచనలను చేశారు. విద్యార్థులు ఉంటున్నటువంటి హాస్టల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రతగా ఉంచుకోవాలని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందజేయాలని తెలియజేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలకు రానున్న జిల్లా అభివృద్ధి సమన్వయ సమావేశంలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



వనమోత్సవం ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో మొక్కలు నాటి నాటిన మొక్కలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ,దౌల్తాబాద్ మండల అధ్యక్షులు దేవుడి లావణ్య నర్సింహారెడ్డి. గడ్డమీది స్వామి, చిక్కుడు స్వామి,గణేష్, స్వామినాథ్ ,కిషన్ డాక్టర్, బోరింగ్ శ్రీను, శ్రీశైలం ,ధీప్ల శివగౌడ్ ,శ్రీకాంత్ ,స్వామి , తుమ్మల గణేష్, మిర్గం రమేష్ ,బొట్కా లక్ష్మన్, ప్రభాకర్ రెడ్డి ,దేవగారి సత్యం, రాంరెడ్డి ,సుధాకర్ ,మణికంఠ ,కోటి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



సిద్దిపేట, సెప్టెంబర్ 9 , (ప్రజాజ్యోతి) :అందాల పోటీలకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే ప్రభుత్వానికి విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ కోసం నిధులు లేవా అని పీ.డీ.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ , ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పీ.డీ.ఎస్.యూ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎనభై ఐదు వందల కోట్ల బకాయిలు ఉన్నా ప్రభుత్వం మొద్దునిద్రలో ఉందన్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తు పట్ల కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రమేష్, నాయకులు రాహుల్, సునీల్, నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక పరివారం ఒక మొక్క యజ్ఞం

పరిసరాల పరిరక్షణకు చెట్లు ముఖ్యం

కొండపాక సెప్టెంబర్ 9. ప్రజా జ్యోతి. కొండపాక మండలంలో ఒక మనిషి ఒక చెట్టు" కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్క నాటి, పచ్చదనం విస్తరించేందుకు ముందడుగు వేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కొండపాకలో తాసిల్దార్ ఎంపీడీవో మార్కెట్ కమిటీ ఆవరణలో కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ తో పాటు వివిధ గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శులు వివిధ పార్టీల నాయకులు చెట్లు నాటారు ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, ఇంటి ముందు, పాఠశాల ప్రాంగణం, దేవాలయాల వద్ద, రోడ్ల పక్కన మొక్కలు నాటారు. "మనమందరం కలిసి ఒక పరివారం



ఒక మొక్క" అనే నినాదంతో ఈ యజ్ఞం కొనసాగుతోంది. పచ్చదనం పెంపొందించుకోవడం వల్ల వాతావరణ మార్పులు తగ్గుతాయని, గ్రామాలు చల్లదనంతో నిండుతాయ నికాలుష్యాన్ని తగ్గించడంలో చెట్లు ప్రధాన పాత్ర పోషిస్తాయని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించగలమ నివివరించారు. ఇంటి ముందు ఒక మొక్క నాటితే మన పిల్లల భవిష్యత్తు కాపాడినట్టే. ఆ చెట్టు నీడలో మనం కూర్చుంటాం, ఆక్సిజన్ మనకు లభిస్తుంది. అందుకే ప్రతి కుటుంబం తప్పక మొక్కలు నాటాలి, వాటిని సంరక్షించాలి" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిన్నారులు కూడా పెద్దలతోపాటు మొక్కలు నాటి ఆనందం వ్యక్తం చేశారు. మహిళలు మొక్కలకి నీళ్లు పోసి, వాటిని కాపాడే బాధ్యత మనందరిదే అన్నారు.

## డ్రిప్పు పైపులను దగ్ధం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు



రాయపోల్, సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు డ్రిప్పు పైపులు దగ్ధం చేసిన సంఘటనవడ్డేపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. బాధితుని కథనం ప్రకారం వివరాలు రాయపోలు మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన నీరుడి సత్యనారాయణ తన పొలం వద్ద ఉన్న డ్రిప్పు పైపులను దున్నడం కోసం ఒక గట్టున పెట్టారు. గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి డ్రిప్ పైపులు, ఆస్తి పైపు పై పెట్రోల్ పోసి తగలపెట్టడంతో పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. దీంతో దాదాపుగా 30 వేల వరకు నష్టం వాటిలిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయబోతున్నట్లు ఎస్సై మానస తెలిపారు

## బస్తీ దవాఖానా ఆకస్మిక తనిఖీ



సిద్దిపేట, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి) ప్రభుత్వం పేద ప్రజలకు సేవలు అందించేందుకు బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసిందని, ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయం సమీపంలోని బస్తీ దవాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీ సందర్భంగా సిబ్బంది హాజరును పరిశీలించి, సమయపాలనపై సూచనలు చేశారు.ప్రస్తుతం నమోదవుతున్న జ్వరం, డెంగ్యూ కేసుల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# గజ్వేల్ మైనార్టీ బాలుర పాఠశాలలో తెలంగాణ భాషాదినోత్సవం

గజ్వేల్ సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి) తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల కళాశాల యందు తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం కాళోజి నారాయణ రావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమం తెలుగు విభాగం అధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ తెలంగాణ భాషా మొక్క ఔన్నత్యాన్ని, అదే విధంగా కాళోజి నారాయణ రావు యొక్క సేవలు కొనియాడారు.అదేవిధంగా మనకి బడిపలుకుల భాష కాదు పలుకుబడుల భాష కావాలి అని కాళోజి నినదించాడు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు అనేక అవమానాలు ఎదుర్కొంది. కాని నేడు, తెలంగాణ భాషకి మంచి గుర్తింపు వచ్చింది, వార్తా పత్రికలు, సినిమాలు, ఎలక్ట్రానిక్ మీడియాలో తెలంగాణ భాషకి మంచి గుర్తింపు వచ్చింది. కవులు, కళాకారులు ,రచయితలు తన రచనలు



, పాటల ద్వారా ఈ భాషకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొస్తున్నారు. మన భాష అంటే మన సంస్కృతి దాన్ని కాపాడు కోవడం మనభాధ్యతఅని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంతో అధ్యాపక బృందం ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# - చేప పిల్లల టెండర్లలో చేతి వాటం

లి ఉచిత చేప పిల్లల పంపిణీ పై చిత్తశుద్ధి ఏది..?

**సిద్దిపేట,సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):**-ముదిరాజులు, మత్స్యకారుల పైన ధృతరాష్ట్ర ప్రేమను వలకబోసిన రేవంత్ రెడ్డి నిండా ముంచి రాజ్యమేలడం న్యాయమా అని,చేప పిల్లల టెండర్ల లో అధికారులు, హస్తం నాయకుల చేతివాటం మూలంగానే ఆలస్యం జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం రోజున మాజీ మంత్రి హరీష్ రావు క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు మేడికాయల వెంకటేశం, జిల్లా నాయకులు రెడ్డి యాదగిరి ముదిరాజులతో కలిసి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ ప్రభుత్వం మీద నిందలు మోపిన రేవంత్ రెడ్డి నేడు ముదిరాజ్, మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు ఇవ్వకుండా ఎగ నామం పెడుతున్నాడని, గత సంవత్సరంలో చేప పిల్లలకు ఎగనామం పెట్టి ఈ సంవత్సరం టెండర్ల పేరుతో కాలయాపన చేస్తున్నాడని మండి పడ్డారు. చేప పిల్లల టెండర్లలో అధికారులు, హస్తం నాయకులు హస్తం ఉందని అందుకే ఈ కాలయాపనన్నారు..చేప పిల్లలు వదిలే సీజన్ అయిపోయి నెల గడుస్తుందని జూన్, జూలైలో ఇవ్వాల్సినటువంటి చేప పిల్లలు



ఇప్పటివరకు కూడా టెండర్లు పూర్తి చేయకపోవడం సిగ్గు చేటన్నారు. గత సంవత్సరం నుండి చేప పిల్లలు ఇచ్చి ఉంటే ముదిరాజులు ఆర్థికంగా చితికిపోయి ఉండేవారు కాదని, ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని వారు అన్నారు. తక్షణమే పూర్తిస్థాయిలో చేపపిల్లల పంపిణీ చేయాలని ,లేదా మత్స్యసొసైటిలకు నగదు బదిలీ చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఇట్టమేన శ్రీనివాస్, అప్పలయచేరువు మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రెడ్డి యాదగిరి ముదిరాజ్, గాడిచర్ల నాగరాజు, కొత్త శంకర్, యాట రాజేష్, శిలాపూర్ రాజు, మైలారం వంశీ తదితరులు ఉన్నారు.

## తల్లి పేరిట మొక్క నాటి...

**భవిష్యత్తు తరాలను కాపాడుకుందాం**

**డిసిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి**



**గజ్వేల్ సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని తల్లి పేరిట ఒక మొక్క నాటిన డిసిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి.మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఒక మొక్క మాటలనే వినూత్న కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ప్రభుత్వం ఉద్యోగులతోపాటు ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు.గజ్వేల్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మార్కెట్ కమిటీ సెక్రటరీ జాన్ వెస్లీ తో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుళ ప్రయోజనాలు ఆశించి సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్లు స్పష్టం చేశారు.ముఖ్యంగా మనిషి జీవితాన్ని ఇచ్చే తల్లిని శాశ్వత జ్ఞాపకం చేసుకోవడం గౌరవించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, జీవనోపాధి, మానవ మనుగడకు దోహదం, రాబోవు తరాలకు ప్రాణవాయువు అందించడం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపల్, పంచాయతీ తదితర ఆఫీసుల వద్ద ఉద్యోగులు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను ప్రభుత్వం అప్పగిస్తుండగా, జిల్లాలో 14 వేల మంది ఉద్యోగులు భాగస్వాములైనట్లు చెప్పారు. జిల్లాలో లక్ష మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోగా,ఎవరైనా స్మృతి వనాల ఏర్పాటుకు ముందుకు వస్తే ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ముఖ్యంగా రోజురోజుకు పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని వివరించారు.ఈ కార్యక్రమంలో బాధ్యుడు సుఖేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ డైరెక్టర్ కర్ణాకర్ రెడ్డి వహీద్ నరసింహారెడ్డి అక్కారం యాదగిరి నర్సాగౌడ్ హరినాథ్ సేటు ఉప్పల శీను సిద్దిపేట శీను రామా గౌడ్ భానుప్రియ సూపర్వైజర్ మహిపాల్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం

తొగుట సిఐ ఎస్.కే.లతీఫ్

వన్ ఎంప్లాయ్ వన్ ప్లాంట్ లో భాగంగా చెట్లు నాటిన పోలీసు సిబ్బంది

**తొగుట సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం అని తొగుట సిఐ ఎస్.కే.లతీఫ్ తెలిపారు. వన్ ఎంప్లాయ్ వన్ ప్లాంట్ లో భాగంగా తొగుట పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై రవీకాంత్ రావు, సిబ్బందితో కలిసి చెట్లు నాటారు. ఈ సందర్భంగా సిఐ లతీఫ్ మాట్లాడుతూ రాబోయే తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే చెట్లను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని విరివిగా చెట్లు నాటాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సకాలంలో వర్షాలు కురవాలన్నా, కాలుష్యం తగ్గాలన్నా చెట్లు నాటడమే సరియైన మార్గమని సూచించారు. చెట్లు నాటడం వల్ల భవిష్యత్ తరాలకు కాలుష్య




రహిత సమాజాన్ని అందించిన వారమౌతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాంరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

...... ఎంపీడీఓ గణేశ్ రెడ్డి

**మిరుదొడ్డి,సెప్టెంబర్ 09, ( ప్రజా జ్యోతి ) :** పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో గణేష్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఒక ఉద్యోగి, ఒక మొక్క అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఉద్యోగి తన తల్లి పేరు మీద చెట్టు నాటాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు తమ తల్లి పేరు మీద మొక్కను నాటి తమ ప్రేమను చాటుకోవడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు ఒక అడుగు ముందుకు వేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో సుమారు 110 మొక్కలను ఉద్యోగులు నాటడంతో పాటు నేటి నుండి వాటి సంరక్షణ చూసుకుంటామని



తెలియజేశారు. మొక్కలు నాటడమే కాకుండా సెల్ఫీలు దిగుతూ తమ ఆనందాన్ని ఉద్యోగులు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ పహీమ్, ఏపీవో సుభాష్, ఆర్ ఐ రాజ్ కుమార్, కొండల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారి కమిటీ అధ్యక్షునిగా మహేష్

**మిరుదొడ్డి, సెప్టెంబర్09, ( ప్రజా జ్యోతి ) :** మిరుదొడ్డి మండల కేంద్రంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పే అమ్మవారి కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎర్రోళ్ల మహేష్ ను , కమిటీ సభ్యులుగా జై భీమ్ యూత్ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా



ఎన్నికైన అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసారి నిర్వహించే అమ్మ వారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని మానండి ప్రకృతిని కాపాడండి

సిద్దిపేటలో ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల ర్యాలీ




**సిద్దిపేట, సెప్టెంబర్ 9,(ప్రజాజ్యోతి)** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించేందుకు కమిషనర్ అశ్రిత్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నుండి మల్లీపర్పస్ హైస్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ ర్యాలీలో ప్లాస్టిక్ వద్దు, ప్రకృతిని రక్షిద్దాం వంటి నినాదాలు నినదించారు. ప్లాస్టిక్ వాడకం వలన సమాజానికి, పర్యావరణానికి కలిగే అనర్థాలను ఇంటింటికీ, చుట్టుపక్కల పదిమందికి అర్థమయ్యేలా వివరించాలని విద్యార్థులకు సూచించారు. అలాగే, ప్లాస్టిక్‌కు బదులుగా భూమిలో కలిసిపోయే ఎకోలాస్టిక్ వంటి పర్యావరణహిత పదార్థాలను వినియోగించాలన్నారు. ర్యాలీ విజయవంతం కావడానికి సహకరించిన పాఠశాలల యాజమాన్యానికి కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ ఉద్యోగులు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, భగవాన్ రెడ్డి, హనుమంత రెడ్డి, సంపత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రాజ్యం ఇదేనా

మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి


కాంగ్రెస్ అంటేనే కరువులు చిరునామా అని, రైతులకు యూరియా అందించాలని, పంట నష్టం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.

**మర్కూక్ సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి )** కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు కోట్లాడుకునే పరిస్థితి ఏర్పడిందని, రైతు రాజ్యం ఇదేనా సీఎం రేవంత్ రెడ్డి అంటూ బి ఆర్ ఎస్ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం మార్కూక్ లో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు ఎరువుల కొరత లేకుండా సకాలంలో ఎరువులు అందించిన ఘనత కేసీఆర్ కు దక్కించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణలో సబ్బండ వర్గాల ప్రజలకు సమస్యలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల బస్సుల్లో మహిళలు సీట్లు దొరక్క కొట్టుకుంటున్న సందర్భాలు చూశానని, ప్రస్తుతం యూరియా దొరక్క మార్కెట్ యార్డులోనే మహిళలు శికలు పట్టుకోవడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండి పడ్డారు. పంటకు సకాలంలో యూరియా అందక ఎదుగుదల ఆగిపోతుందని, యూరియా అందించడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలం అయ్యారని ఆరోపించారు. ఒక యూరియా బస్తా కోసం రోజుల తరబడి పడిగాపులు, రాత్రి పూట జాగారం చేయాల్సి పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. రైతులు ఇటు యూరియా కోసం ఆటు పంట కోసం పడరాని ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

# ఘనంగా తెలంగాణ తెలుగు భాషా ఉత్సవాలు.



దౌల్తాబాద్ సెప్టెంబర్ 09: ప్రజా జ్యోతి తెలంగాణా తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ దుర్గా ప్రసాద్ మరియు తెలుగు భాషా ఉపాధ్యాయులు నరేందర్ అధ్వర్యంలో తెలుగు భాషా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వివిధ కవుల చిత్రపటాల ప్రదర్శన, వర్ణమాల,అక్షర మాలలు, వ్యాకరణ అంశాల చిత్రాలు, చార్ట్స్ ల ప్రదర్శన, కథల చిత్ర ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు, పద్యపఠన పోటీలు, గేయాల పోటీలు, బుర్రకథ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు గొప్పతనాన్ని తెలుపుతూ,వారి కవితలు,రచనల గురించి వివరించారు.ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కాళోజీ పోషించిన పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు తిరుపతి ,శివకృష్ణ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



**చిన్నకోడూరు 09 సెప్టెంబరు (ప్రజా జ్యోతి)** మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించే బాధ్యత మనందరిపై ఉందని ఎంపీడీవో జనార్ధన్ అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సలీం మియా తో కలిసి ఆయన మాట్లాడారు. ఇప్పటికే కళాశాలలో 1600 మొక్కలను నాటామని నేడు మరో 100 మొక్కలను నాటామన్నారు. రానున్న రోజుల్లో కళాశాల ఆవరణను సుందర వనముగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఒక్కో విద్యార్థి నాటిన ఒక్కో మొక్కను రెండు సంవత్సరాలు కంటికి రెప్పలా కాపాడుకోవాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సోమిరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఏపీవో స్రవంతి, ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులున్నారు.

## ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలి



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 09, ( ప్రజా జ్యోతి ):** గత పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు రోడ్డు ధ్వంసం అయింది. అధికారులకు చెప్పిన స్పందించకపోవడం పై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు, రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి బిజెపి రాష్ట్ర నాయకుడు బిక్షపతి రోడ్డు మరమ్మతులు చేయించి అందరి ముందు శభాష్ అనిపించుకున్నారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట- భూంపల్లి మండలం రుద్రారం గ్రామం నుండి ఖాజీపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా ధ్వంసం అయింది. రెండు గ్రామాల మధ్య పూర్తిగా రాకపోకలు నిలిచిపోవడంతో గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రోజులు గడిచిపోతున్నప్పటికీ రోడ్డు మరమత్తు పనులు చేయకపోవడంతో విద్యార్థులు, రైతులు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రెండు గ్రామాలకు చెందిన ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బిజెపి రాష్ట్ర నాయకుడు మల్లన్న గారి బిక్షపతి తన సొంత డబ్బులతో ట్రాక్టర్ల ద్వారా మట్టిని పోసి రోడ్డు మరమ్మత్తు పనులను చేయించాడు. గతంలో సైతం ఇలానే రోడ్డు వర్షాకాలంలో తెగి ఇబ్బందులకు గురైన, అధికారులు బ్రిడ్జి నిర్మాణం చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ద్వారానే మళ్లీ సమస్య ఉత్పన్నమైందని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. తాత్కాలికంగా రోడ్డు మరమ్మత్తు పనులు చేయించిన మల్లన్న గారి బిక్షపతికి రెండు గ్రామాల ప్రజలతోపాటు రైతులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పనులు పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

వర్గల్ మండల కేంద్రంలో మంగళవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఆయన త్వరలోనే పనులు పూర్తి చేసి గృహప్రవేశాలు చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అలాగే సీసీ రోడ్డు నిర్మాణాలు పరిశీలించగా, అవసరమైన ప్రతి చోట అంతర్గత రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. ఇందుకోసం నిధులు మంజూరైనట్లు చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి 3500 ఇండ్లు కేటాయించగా, వివిధ దశలలో ఉన్నట్లు చెప్పారు. వీరికి ఇప్పటికే మొదటి విడత రూ లక్ష చొప్పున అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా వర్తింపజేస్తుండగా, పేద వర్గాలకు న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ప్రవీణ్ గౌడ్, నీల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల నర్సారెడ్డి, వర్గల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మీ అందరి ఆశీర్వాదాలు...వైద్యుల కృషి వల్లే త్వరగా కోలుకున్నాను

**- చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**చేర్యాల/మద్దూరు,సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):** మద్దూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మద్దూర్,దూల్మిట మండలాల పరిధిలో ప్రభుత్వం అమలు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల సంబంధించిన 53 మంది లబ్ధిదారుల చెక్కులు మరియు 10 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...జూన్ 11న ప్రమాదవశాత్తు జారిపడి పెద్ద ఆపరేషన్ జరిగిన విషయం తెలిసిందే. వైద్యుల కృషి, నియోజక వర్గ ప్రజల ప్రార్థనలు, మీ అందరి ఆశీర్వాదాలతో మూడు నెలల తరువాత కోలుకుని త్వరగా మీ ముందుకు వచ్చానని ఈ సందర్భంగా మీ అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నాను తెలిపారు. వ్యవసాయానికి సంబంధించిన ఇబ్బందులు కూడా చాలా మంది ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎరువు లు, యూరియా కొరతపై సమస్యలు వస్తున్నాయి. ఈ విషయాలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నానని తెలియజేశారు. ప్రజలందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది. మీరు తెలియజేసే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి.

**ఎంపీడీవో గఫూర్ కాద్రి.**

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 09:** ప్రజా జ్యోతి మొక్కలు నాటి ప్రతి ఒక్కరు వాటిని సంరక్షించుకోవాలని దౌల్తాబాద్ ఎంపీడీవో గఫూర్ కాద్రి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏక్ పెడ్ మాకే నామ్. వన మహోత్సవ సందర్భంగా వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించుకొని పెంచి పెద్ద చేయాలని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం పచ్చదనం ఎంతో ద్రోధ పడతాయని అన్నారు. మొక్కలు నాటేందుకు ప్రభుత్వం ఉచితంగా మొక్కలను సరఫరా చేస్తుందని . ప్రతి ఇంటిలో వివిధ రకాల మొక్కలు పెంపొందించుకోవాలని అన్నారు. మొక్కలు లేకపోవడం వలన పర్యావరణ పరిశుభ్రత కోసం ఎంతో ఇబ్బందిగా ఉందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితవన దినోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చార ఈ కార్యక్రమంలో తాసిల్దార్ చంద్రశేఖర రావు, డిప్యూటీ తాసిల్దార్ జహీర్ ,సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, జైపాల్ రెడ్డి, డాక్టర్ నాగరాజు, ఏపీవో రాజు, రాజేశ్వర్, తో పాటు తదితరులు పాల్గొన్నారు




## ఒక యూరియా బస్తా కోసం



**మర్కూక్ సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి)**యూరియా బస్తాల కోసం రైతులకు తప్పని తిప్పలుగా మారుతుంది. నిత్యం రైతులు పడిగాపులు కాస్తున్నారు. మంగళవారం మర్కుక్ మండల రైతు వేదిక వద్ద యూరియా పంపిణీ కార్యక్రమం ఉందని తెలుసుకున్న రైతులు అధిక సంఖ్యలో రైతు వేదిక వద్దకు చేరుకున్నారు. అధికారులు రాకముందే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకొని పాస్ పుస్తకాలు, చెప్పులు, టవల్స్ క్యూలో వరుసగా పెట్టారు. మధ్యాహ్నం వచ్చిన రైతులు యూరియా దొరకడం కష్టమని కొంతమంది రైతులు వెనుతిరిగి వెళ్లారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ యూరియా వచ్చిన కాడికి పంపిణీ చేసినట్లు తెలిపారు. విడతలవారీగా రైతులందరికీ యూరియా అందించడం జరుగుతుందని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని కోరారు.

## మొక్కలతోనే మానవ మనుగడ

**- చెట్లే జీవరాశికి ఆధారం**

**- ఘనంగా ఎక్ పేడ్ మాకే నామ్**

**- మొక్కలు నాటిన దుబ్బాక సీఐ శ్రీనివాస్ ఎస్ఐ కీర్తిరాజు**



**దుబ్బాక సెప్టెంబర్ 09,( ప్రజా జ్యోతి)** మొక్కల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని దుబ్బాక సి ఐ పాలేపు శ్రీనివాస్ , ఎస్సై కీర్తి రాజు లు సూచించారు. సిద్దిపేట జిల్లా సి పి ఆదేశాల నిర్వహించిన "నాటుదాం ఒక మొక్క- అమ్మ పేరు మీద" (ఏక్ పెడ్ మాకే నామ్) కార్యక్రమంలో ఆయన పాల్గొని, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది గా విధులు నిర్వహిస్తున్న 20 ట్రీ గార్డులను అమర్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... నేడు నాటేందుకు అవసరమైన మొక్కలను మున్సిపాలిటీ కార్యాలయం నుంచే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మొక్కలతోనే మానవ మునగడ సాధ్యమవుతుందని, చెట్టే జీవరాశి మనుగడకు ఆధారమని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వల్లంపట్లలో "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమం



**చేర్యాల (మద్దూరు), సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** మద్దూరు మండలంలోని వల్లంపట్ల మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో " ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా రాణి, ఉపాధ్యాయులు కొండ శ్రీధర్, శ్రీలత, రమాదేవి, గ్రామ అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు పాఠశాలలో మొక్కలు నాటారు. పర్యావరణంపై అవగాహనను విద్యార్థుల్లో పెంచడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు సైతం సులభంగా పెంచగల చిన్న మొక్కలను నాటి పచ్చదనం పట్ల శ్రద్ధ చూపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

విద్యార్థి దశ భవిష్యత్తుకు బంగారు బాట

ట్రాఫిక్ నిబంధనలు నేర్చుకోవడం చాలా ముఖ్యం

త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్



**సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి)** సైబర్ నేరాల పట్ల మీరు మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ సూచించారు.మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదన్నారు. ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి సారించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవడం జరుగుతుంది అన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ సరఫరా చేసిన విక్రయించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడటం వల్ల ఆరోగ్యంపై, కుటుంబంపై, సామాజిక జీవితంపై, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉంది. డ్రగ్స్ మూలంగా సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలను వివరిస్తూ మాధకద్రవ్యాల ను తరిమి కొట్టడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, యువత కూడా మాధకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మాధకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని యువతకు పిలుపునిచ్చారు.విద్యార్థి దశలో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు నేర్చుకోవడం చాలా ముఖ్యం,మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపవద్దని సూచించారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు షహనాజ్ సుల్తానా, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. లిలి త్రి టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమం ఒక ఉద్యోగి ఒక మొక్క, ఏక్ పెడ్ మాకే నామ్ (తల్లి పేరున ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మొక్క నాటి పోలీస్ స్టేషన్ సిబ్బందితో ఒక మొక్క నాటించి కార్యక్రమలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ కానిస్టేబుల్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు విద్యార్థి దశ భవిష్యత్తుకు బంగారు బాట ట్రాఫిక్ నిబంధనలు నేర్చుకోవడం చాలా ముఖ్యం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి) సైబర్ నేరాల పట్ల మీరు మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ సూచించారు.మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదన్నారు. ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి సారించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవడం జరుగుతుంది అన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ సరఫరా చేసిన విక్రయించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడటం వల్ల ఆరోగ్యంపై, కుటుంబంపై, సామాజిక జీవితంపై, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉంది. డ్రగ్స్ మూలంగా సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలను వివరిస్తూ మాధకద్రవ్యాల ను తరిమి కొట్టడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, యువత కూడా మాధకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మాధకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని యువతకు పిలుపునిచ్చారు.విద్యార్థి దశలో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు నేర్చుకోవడం చాలా ముఖ్యం,మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపవద్దని సూచించారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు షహనాజ్ సుల్తానా, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. లిలి త్రి టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమం ఒక ఉద్యోగి ఒక మొక్క, ఏక్ పెడ్ మాకే నామ్ (తల్లి పేరున ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మొక్క నాటి పోలీస్ స్టేషన్ సిబ్బందితో ఒక మొక్క నాటించి కార్యక్రమలో భాగస్వాములయ్యారు. ఈ సబ్ ఇన్స్పెక్టర్ కానిస్టేబుల్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా" కాళోజి " కి ఘన నివాళి

– మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్




**దుబ్బాక ప్రతినిధి , సెప్టెంబర్ 09 ( ప్రజా జ్యోతి)** నిజాయితీతో జీవించినందుకే విశ్వ మానవుడిగా చరిత్రలో నిలిచిన గొప్ప కవి కాళోజి అని మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం రోజున దుబ్బాక మున్సిపల్ కార్యాలయంలో కాళోజి 111 వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అన్యాయం ఎక్కడ జరిగినా ఎదిరించడమే కాళోజి నైజం అన్నారు. తన కలంతో ఎన్నో కవితలు రాసి ప్రజలకు ప్రేరణ ఇచ్చారని , మానవతావాది ఓర్పునిచ్చే వ్యక్తిగా తెలుగు సాహిత్యం సమాజానికి చిరస్మరణీయుడుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాళోజీ చిత్రాన్ని చిత్రించిన రామకోటి రామరాజు

తెలుగు భాషా దినోత్సవ మూల కారకులు కాళోజీ

అవాలతో అద్భుత కాళోజీ చిత్రం ఆవిష్కరణ






**రాయపోల్ సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** ప్రజాకవి, పద్మవిభూషన్ కాళోజీ 111వ జయంతిని పురస్కరించుకుని కాళోజీ నారాయణరావు చిత్రాన్ని అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా చిత్రించి మంగళవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షుల, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషి, తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షలను రగిలించిన ప్రజాకవి కాళోజీ అన్నారు. అక్షర రూపం దాల్చిన ఓ సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అంటూ చైతన్యాన్ని చక్కగా చెప్పిన ప్రజాకవి కాళోజీ అన్నారు. పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అన్న కాళోజీ మాటలు మర్చిపోలేనివి అన్నారు. తెలుగు భాషా దినోత్సవ మూల కారకులు కాళోజి అన్నారు.

## నలంద విద్యాలయంలో గురుపూజోత్స వేడుకలు



**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):–** సమాజానికి ఉపయోగపడే విదంగా విద్యార్థులను తయారుచేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉంటుందని నలంద విద్యాలయం ప్రిన్సిపాల్ గాలిపల్లి హరినాథ్ అన్నారు. సర్వేపల్లి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని నలంద విద్యాలయంలో మంగళవారం నాడు గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ తల్లితండ్రుల తరువాతి స్థానం గురువులదేనని,విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధ గా విని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను యాజమాన్యం, విద్యార్థులు శాలువాలు, మెమొంటతో సత్కరించారు .ఉపాద్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని తప్పకుండా పాటించి దేశ అభివృద్ధిలో పాల్గొంటామని విద్యార్థులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు డైరెక్టర్ నిత్యశ్రీ , సిహెచ్ నాగరాణి ,కే అనిత, గౌసియా బేగం, అమ్రిన్ ,అమృత, శిరీష అంజలి పాల్గొన్నారు

# నేటి మొక్కలే రేపటి వృక్షాలు

వాతావరణ సమతుల్యానికి మొక్కలు ఎంతో ఉపయోగపడతాయి
రాజగోపాల్పేట్ ఎస్సై వివేక్

నంగునూరు సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి) నాటి మొక్కలే రేపటి వృక్షాలని రాజగోపాల్పేట ఎస్సై వివేక్ అన్నారు మంగళవారం నాడు మండల పరిధిలోని రాజగోపాల్పేట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఒక ఉద్యోగి ఒక మొక్క ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రాజగోపాల్పేట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఎస్సై వివేక్ మాట్లాడుతూ నాటి మొక్కలే రేపటి వృక్షాలు అని ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు మొక్కలు వాతావరణ సమతుల్యానికి ఎంతో ఉపయోగపడతాయి అన్నారు నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు ఈ మొక్కలు భావితరాలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో అందించడానికి



ఉపయోగపడతాయన్నారు ఈ కార్యక్రమంలో రాజగోపాల్పేట్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వమే కారణం

-రైతు సమస్యలపై కాంగ్రెస్ తప్పుదోవ
బీజేపీ మండల అధ్యక్షుడు జాలిగం రమేష్

కోహెడ, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి) రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్రం కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వమే అని బీజేపీ మండల నాయకుడు ఆరోపించారు. కోహెడ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.మండల అధ్యక్షుడు జాలిగం రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఖమ్మం వెంకటేశం మాట్లాడుతూ,గతేడాదికంటే ఈసారి సెప్టెంబర్ 8 వరకు ఎక్కువ యూరియా కొనుగోలు జరిగింది. ఇంకా 25 వేల మెట్రిక్ టన్నుల స్టాక్ ఉంది. అయినా రైతులకు అందకపోవడం కాంగ్రెస్ నేతలే వ్యాపారులతో కుమ్మక్కై బ్లాక్ మార్కెట్కు మళ్లించడమే కారణం అని విమర్శించారు.కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విస్మరించి, ప్రజల దృష్టిని మళ్లించేందుకే మోదీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. కేంద్రం పాలనలో 2014%-%2024 వరకు యూరియా కొరతే రాలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే సమస్యలు మొదలయ్యాయి అని నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి,పిల్లి నర్సయ్య, గుగ్గిళ్ల శ్రీనివాస్, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, బండ జగన్,మ్యాకాల సురేందర్ రెడ్డి, రామంచ రాంచంద్రరెడ్డి, కక్కర్ల దామోదర్, కంది సత్యనారాయణ రెడ్డి, చేపూరి తిరుపతి, నాగు అజయ్, ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బోలుమల్ల ఆంజనేయులు, కొండబత్తిని సతీష్, నరాల శ్రీకాంత్, దాసరి వెంకటేష్, చిగురు సంజీవరెడ్డి, బండ సుమన్, ముంజ సాగర్, గుళ్ల సతీష్, జాలిగం



అనిల్, దానావేని రమేష్,ఎడమల రాజు, గొర్ల వెంకటస్వామి, అన్నాడి మధుసూదన్ రెడ్డి, పందిపల్లి రవితేజ, సూరు రాజు, జాగిరి శ్రీనివాస్, కత్తెర శ్రీనివాస్, అందవేని రాములు, గుర్రం వెంకటరెడ్డి, మెండే సంతు, సంగెం మహేష్, శతావేని హరీష్,జాగిరి పర్శరాములు, రాగుల మహేష్, రాజు, ఇట్టిరెడ్డి బాల్ రెడ్డి,మూల రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, కొమ్మిడి సంజీవరెడ్డి, పెరుగు సంజీవరెడ్డి, మెట్టు సంజీవరెడ్డి, దొంగల మహేందర్ రెడ్డి, బట్టు రవీందర్ రెడ్డి, రాగుల రాకేష్, తడకల సంజీవరెడ్డి, కర్రెడ్ల నర్సింహారెడ్డి, పులుగుర్ల రాజిరెడ్డి, జాలిగం బాలయ్య, గువ్వాడి రవీందర్, పోలు సంతోష్, బోయిని యాదయ్య, కొత్తూరు వెంకటేష్, బుర్ర రమేష్, ఎగుర్ల ఐలేష్, కే రాజు, సతీష్, సీఎచ్ సంపత్, శ్రీనివాస్, ఐలయ్య, పి. సురేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెట్ల పెంపకం ద్వారానే పర్యావరణ పరిరక్షణ

-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ

బెజ్జంకి సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి): చెట్లను అధికంగా పెంచడం ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ అన్నారు. మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో "ఏక్ పేడ్ మా కె నామ్" నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని, ఆయన మొక్కను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లి పేరు మీద ఒక మొక్కను నాటి, ప్రతి ఒక్కరూ బాధ్యతగా, ఆ మొక్కను సంరక్షించాలని పిలుపునిచ్చారు. నేటి మొక్కలే రేపటి వృక్షాలని, పర్యావరణ పరిరక్షణకు వృక్ష సంపదనే ప్రధానమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్సయ్య, మచ్చ కుమార్, బండిపెల్లి రాజు, నాయకులు ఎర్రల రాజు, రమేష్, శంకర్, శ్రీనివాస్, మార్కెట్



సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాల అండగా ఉంటా

- బిఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు కత్తి కార్తిక గౌడ్



దుబ్బాక ప్రతినిధి ,సెప్టెంబర్ 09, ( ప్రజా జ్యోతి) బాధిత కుటుంబాలను ఆదుకోవడమే తన లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అన్నారు. మంగళవారం రోజున అక్బరుపేట్/ భూంపల్లి మండలం లోని చిన్న నిజాంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఎల్లా గౌడ్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బాధిత కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని ఇదే కాకుండా ప్రభుత్వపరంగా వచ్చే సంక్షేమ పథకాలన్నీ అందేలా కృషి చేస్తానన్నారు. వారి వెంట సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి , దుబ్బారాజ గౌడ్ , మహేందర్ గౌడ్ ,భిక్షపతి మైపాల్ , శ్రీనివాస్ , వీరయ్య , మల్లేశం , స్వామి , కనకయ్య , రాములు , పరుశురాం , కామోజీ అనురాధ తదితరులు ఉన్నారు.

## కాళోజి జయంతి... నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లా



చేర్యాల సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):చేర్యాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రజాకవి శ్రీ కాళోజి నారాయణ జయంతి మరియు తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా కాళోజి చిత్రపటానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మన తెలంగాణ భాషను, యాసలో ని మాధుర్యాన్ని తన రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజాకవి కాళోజీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో జింకల పర్వతాలు, వుల్లంపల్లి కరుణాకర్, మల్లేశం, మంచాల కొండయ్య, పచ్చిమడ్ల మానస, బి ఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే రసమయి పరామర్శ



బెజ్జంకి సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి) మండలంలోని పలు బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ మంగళవారం పరామర్శించారు. మండలంలోని రేగులపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ మాతంగి ఐలయ్య, దాచారం గ్రామానికి చెందిన రెడ్డవేని చంద్రశేఖర్ తండ్రి, రెడ్డవేణి శ్రీనివాస్ తల్లి, గుండారం గ్రామానికి చెందిన ఎలుకంటి మల్లారెడ్డి లు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షులు ఏనుగుల ఐలయ్య, తాళ్ళ స్వామి, మాజీ ఏఎంసి దీటి రాజు, వడ్లకొండ శ్రీనివాస్, గురువారెడ్డి, రామలింగారెడ్డి, అమరేందర్ రెడ్డి, కనగండ్ల సతీష్ తదితరులు ఉన్నారు.